విజయభాను

Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శుక్రవారం 16-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 154 పేజీలు : 8 వెల : 1 రూపాయి

29సార్లు దిల్లీకి వెళ్లినా.. అన్ని సమస్యల్లో అండగా నిలిచినా



అన్యాయమే

- హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేద్దాం
- మనది క్రమశిక్షణ కలిగిన పార్టీ..
- ఎవరినీ నిందించొద్దు
- పదవులకంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యం
- తెదేపా సమన్వయ సమావేశంలో చంద్రబాబు

అమరావతి: ఇకపై రోజూ పార్టీకి కొంత సమయం కేటాయిస్తానని, త్వరలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాల మాదిరి గానే ఏపీకి కేటాయింపులు జరిపారు తప్ప.. ప్రత్యేకంగా చేసిందేమీ లేదని సీఎం స్పష్టం చేశారు. 29సార్లు దిల్లీ వెళ్లినా బడ్జెట్లో మనకు మళ్లీ అన్యాయం చేశారని..., హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగించాల్సిందేనని తేల్చి చెప్పారు. తెలుగుదేశం క్రమశిక్షణ తరువాయి 2లో

బాబు హయాంలో మహిళలపై వేధింపులు

మహిళలపై దాడులను ప్రోత్సహిస్తున్న టీడీపీ

ఎమ్మెల్యేను జైల్లో పడేసి ఉంటే అకృత్యాలు మళ్లీ జరిగేవా?

మహిళల ముఖాముఖిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

సీఎం నియోజకవర్గంలో మహిళ బట్టలూడదీశారు

మహిళా ఎమ్మార్వోపై దాడి చేసిన ఎమ్మెల్యేపై చర్యలేవి?

మహిళల ముఖాముఖిలో వైఎస్ జగన్

ఉదయగిరి : అక్రమంగా ఇసుకను దోచుకుంటూ, అడ్డుకున్న మహిళా ఎమ్మార్వోను జుట్టుపట్టి ఈడ్చిన ఎమ్మెల్యేను కాల్చి పారేయకుండా, కనీసం అరెస్టు చేసి జైల్లో వేయకుండా.. బాధితురాలిపై చంద్రబాబు ప్రభుత్వం కన్నెర్ర జేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా చెప్పిన మాటలు అక్షర సత్యమని అన్నారు. గురువారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రేణమాల గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళల ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఓ దళిత మహిళను బట్టలూడదీసి అవమానించి, ఆ ఘటనను చిత్రించి సోషల్మీడియాలో పెడితే చర్యలు లేవు. మహిళలపై జరుగుతున్న దాడులపై ఫిర్యాదును మహిళా కమిషన్ తీసుకోకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. దీంతో దిగొచ్చిన కమిషన్ ఫిర్యాదును స్వీకరించింది. బాబు హయాంలో మహిళలపై దారుణంగా వేధింపులు తరువాయి 2లో

యూపీఏ నిర్వాకాలు బయటపడుతున్నాయి

నీరవ్ కుటుంబంపై ఎన్ఫోర్స్మెంట్ దాడులు

రక్షణ మంత్రి నిర్మల సీతారామన్

షిల్లాంగ్ : బ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టిన నీరవ్ మోదీ కుంభకోణంపై రక్షణ మంత్రి నిర్మల సీతారామన్ స్పందించారు. గత యూపీఏ ప్రభుత్వం నిర్వాకాల ఫలితమే ఇప్పుడు బయట పడుతోందన్నారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.

నీరవ్ మోదీ రూ.11,300 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆరోపించింది. రూ.280 కోట్ల మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ గురువారం నీరవ్ ఆస్తులపై దాడులు నిర్వహించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ సునీల్ మెహతా మాట్లాడుతూ గత నెల మూడో వారంలో ఈ మోసాలను గుర్తించామని, అయితే ఈ మోసాలు 2011లో ప్రారంభమయ్యాయని చెప్పారు. తరువాయి 2లో

సెల్ఫోన్ వెలుగులో సర్జరీ..

ప్రభుత్వ ఆసుపత్రులు... పేదలకు వైద్యం అందించే దేవాలయాలు. అది మాటల్లో మాత్రమే... చేతల్లో మాత్రం పూర్తిగా రివర్స్. అదే నిర్లక్ష్యం... అవే పొరపాట్లు.. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో నిర్వాకం.. వార్త 2లో..

చేసిన మేలు మరిచిన టీడీపీ

కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా ముద్రవేసుకుంటున్నారు

బిజెపి మౌనాన్ని అలుసుగా తీసుకోవద్దు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

విశాఖపట్నం: రాష్ట్ర విభన అనంతరం 2014 ఎన్నికల పొత్తుల నాటినుంచి అధికారాన్ని చేపట్టిన తరువాత నేటి వరకు కేంద్రలో ఉన్న పాలక పక్షమైన బిజెపి ఏపీలో మిత్రపక్షమైన టీడీపీకి ఎన్నో విధాలుగా మేలు చేసినప్పటికీ, ఆ మేలును మరిచిన టీడీపీ నేతలు బిజెపిపై అవాకులు చెవాకులు చేయడం విడ్డూరంగా ఉందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక బిజెపి నగర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ఏపీలో బిజెపిని నాశనం చేసేందుకే విపక్షాలతోపాటు టీడీపీ కూడా కుట్ర చేస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక లోటులో తరువాయి 2లో

సోదాలకు సహకరించండి : శ్రీనివాస్‌రెడ్డికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: ఇంట్లో సోదాలు చేసేందుకు దర్యాప్తు అధికారులకు సహకరించాలని హెచ్ఎండీఏ ప్రణాళిక విభాగం సంచాలకుడు పురుషోత్తమ్‌రెడ్డి సన్నిహితుడు శ్రీనివాస్‌రెడ్డికి హైకోర్టు స్పష్టం చేసింది. తనను ఇంట్లోకి వెళ్లకుండా అనిశా అధికారులు అడ్డుకుంటున్నారని శ్రీనివాస్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో గురువారం విచారణ జరిగింది. ఏసీబీ అధికారులు సోదాలు చేసేందుకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది.

వారి ఎదుట విచారణకు హాజరుకావాలని, అవసరమైతే న్యాయవాదిని వెంట ఉంచుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. అనిశా అధికారులు చట్ట పరిధికి లోబడి వ్యవహరించాలని సూచించింది. అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ ప్రణాళికా విభాగం సంచాలకుడు పురుషోత్తమ్‌రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్న సంగతి తెలిసిందే.

టెట్ నిర్వహణపై మంత్రి గంటా వివరణ

21 నుంచే పరీక్షలు

అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను యథావిధిగానే నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పష్టంచేశారు. ఈ నెల 21 నుంచి మార్చి 3 వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు ఐచ్చికంగా సూచించిన సెంటర్లు కాకుండా ఇతర రాష్ట్రాల్లో కేటాయించడం, హాల్ టికెట్లలో తప్పులు దొర్లడం తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో సెంటర్లు కేటాయించడంపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. కొన్ని జిల్లాల్లో తక్కువ పరీక్ష కేంద్రాలు, తక్కువ ఆన్‌లైన్ కంప్యూటర్ సీటింగ్ కెపాసిటీ వుండటం వల్లే ఇలా జరిగిందని వివరించారు. మొత్తం 4,46,833మంది అభ్యర్థుల్లో ఇతర రాష్ట్రాల్లో సెంటర్లను కేటాయించిన అభ్యర్థులు తరువాయి 2లో

ఫ్లోరిడాలో కాల్పులు..

- 17మంది చిన్నారులు మృతి
- మరో 14 మందికి గాయాలు

పార్క్‌ల్యాండ్: అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. ఫ్లోరిడా పార్క్‌ల్యాండ్‌లోని మర్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ పాఠశాలలో ఓ యువకుడు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో తరువాయి 2లో

విభజన హామీల అమలు కోరుతూ

4న కొవ్వొత్తులతో నిరసన

- అన్ని పార్టీల నాయకులతో మహా నిరసన
- ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ

విశాఖపట్నం : రాష్ట్ర విభజన హామీల అమలు కోసం మార్చి 4న కొవ్వొత్తులతో మహా నిరసన ప్రదర్శ నిర్వహించాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక తలపెట్టింది. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. ఈ నెల 12 నుంచి నర్సీపట్నం, విజయనగరం, మాడుగుల ప్రాంతాల్లో చేపట్టిన ఉత్తరాంధ్ర జనఘోష కార్యక్రమాలు విజయవంతం కావడంతో మార్చి 2 వరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. పార్లమెంటు తరువాయి 2లో

స్వార్థ ప్రయోజనాలే తప్ప
రాష్ట్ర ప్రయోజనాలొద్దా?

- మంత్రి గంటా ఓ ఫోర్ట్వంటీ
- వైకాపాను విమర్శించే హక్కు లేదు
- రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి ప్రజల్లో చులకనయ్యారు

వైకాపా నేత గుడివాడ

విశాఖపట్నం : మంత్రి గంటా శ్రీనివాసరావుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదవుల కోసం గంటా ఎన్ని పార్టీలు మారారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. గురువారం విశాఖలోని పార్టీ కార్యాలయంలో గుడివాడ అమర్నాథ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రి గంటా శ్రీనివాసరావు 420 (ఫోర్ ట్వంటీ) కాదు, 840. ఆయన ఎన్ని పార్టీలు మారారో అందరికీ తెలుసు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేస్తానని ప్రకటించే దమ్ము గంటాకు ఉందా?.

లక్షల కోట్ల విశాఖ భూ కుంభకోణాల్లో ఆద్యుడు గంటానే. ఆ విషయాన్ని సహచర మంత్రి అయ్యన్నపాత్రుడే చెప్పారు. హుద్హుద్ తుఫానుతో విశాఖ అతలాకుతలమైతే గంటా ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. అలాంటి గంటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు. రాజీనామాలపై మాట్లాడే హక్కు టీడీపీ నేతలకు లేదు. ఓటుకు కోట్లు కేసుకు భయపడి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. ప్రజల్లో చులకన అయిపోతున్నామని గ్రహించి టీడీపీ నేతలు డ్రామాలకు తెరలేపారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్ఆర్ సీపీ పోరాటం అందరికీ తెలుసు. టీడీపీకి స్వార్థ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు అని ధ్వజమెత్తారు.

సెల్ఫోన్ వెలుగులో సర్జరీ

గుంటూరు : ప్రభుత్వాసుపత్రులు... పేదలకు వైద్యం అందించే దేవాలయాలు. కార్పోరేట్ హాస్పిటల్స్కు ధీటుగా... ప్రభుత్వాసుపత్రుల్ని తీర్చదిద్దామని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకొంటున్న రోజులివి. కాని అది మాటల్లో మాత్రమే... చేతల్లో మాత్రం పూర్తిగా రివర్స్. అరకొర సౌకర్యాలతో పాటు అక్కడి సిబ్బంది తీరుతో అక్కడికి వెళ్లాలంటేనే జనాలు భయపడి... అప్పో సొప్పో చేసి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లిపోతున్నారు. పద్ధతి మార్చుకోవాలని... సిబ్బందికి పదే, పదే చెప్పినా లాభం లేకుండా పోతోంది. వాళ్లు అదే నిర్లక్ష్యం... అవే పొరపాట్లతో రోగుల ప్రాణాలు మీదకు తెస్తున్నారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో అలాంటి ఘటనే జరిగింది. మరీ దారుణంగా సెల్ఫోన్ వెలుగులో ఆపరేషన్ చేస్తూ అడ్డంగా దొరికిపోయారు.

చైతన్య మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థినులకు వ్యాపార వ్యవస్థాపనపై వర్క్షాప్

విశాఖపట్నం : స్థానిక చైతన్య మహిళ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్మెంట్(ఎపిఎస్ఎస్డిసి) వారి ఆధ్వర్యంలో ఎం.కాం విద్యార్థినులకు వ్యాపార వ్యవస్థాపన మీద మూడు రోజులు పాటు ఈనెల 17వరకు వర్క్షాపు నిర్వహించబడుచున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రమహలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకిరణ్ వెలినాటి, సిఇఓ శ్రీ కిరణ్, టెక్నాలజిస్, ట్రైనర్గా వ్యవ హరించారు. ఇటువంటి వర్క్షాప్స్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, వ్యాపార ధృక్పద లక్ష్యాలు ఏర్పడతాయని తెలియజేశారు. ఎపిఎస్ఎస్డిసి ఇన్ఛార్జి శైలజ, కో-ఆర్డినేటర్ గణేష్, డిఐటిఓ కె.బి.భాగ్యశ్రీ పర్యవేక్షించారు.

విఎస్పీ ఉద్యోగులకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై అవగాహన

గాజువాక: విశాఖస్టీల్ప్లాంట్ ఉద్యోగులకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసే విధానం, నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఆదాయపన్ను శాఖ అధ్వర్యంలో విశాఖ స్టీల్ప్లాంట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆదాయపన్ను ప్రధాన ప్రిన్సిపల్ కమీషనర్ బి.జి.రెడ్డి మాట్లాడుతూ గడువు తేదీలో ఉద్యోగులు రిటర్న్స్ తప్పని సరిగా దాఖలు చేయాలని అన్నారు. అసంబద్ధత లేదా మోసపూరిత రాబడుల నుంచి ఉత్పన్నమయ్యో సమస్యలను అధిగమించాలంటే రాబడులపై ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేయాలని నొక్కిచెప్పారు. జాయింట్ కమీషనర్ ఆర్ ఎస్ అరవిందక్షన్ మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు సందేహాలను వివరించేందుకు, అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించేందుకు ఐ.టి శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఐ.టి కమిటీ సిఈటీ షీతల్ సరిన్ పవర్ పాయింట్ ప్రెజెంట్ ద్వారా ఇ.ఫైలింగ్ సిస్టంను వివరించారు. ఈ కార్య క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ సి.యం.డి మధుసూధన్, ఉక్కు వివిద విభాగాల డైరెక్టర్లు వి.వేణుగోపాల్రావు, ఆర్ రమణి, పి.ఎస్ గుప్త, (ఇడి), అధికారులు ఎన్.వి.బి.రామాశర్మ, విశాఖపట్నం డివిజన్ ఆదాయపు పన్ను అధికారులు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి పాలిటెక్నిక్లో పాలిసెట్ అప్లికేషన్లు

అచ్యుతాపురం: ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ దరకాస్తులు (అప్లికేషన్) విక్రయిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో దరకాస్తు వెల రూ.350లని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సుసూర ప్రాంతాలు వెల్లకుండా అందుబాటులో ఉండటంకోసం ప్రభుత్వం ఈ సదుపాయం కల్పించందన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలకు నేరుగా వచ్చి సంప్రదించాలని లేదా ఫోన్ నెం. 9642365636కు ఫోన్ చేసి వివరాలు కనుక్కోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మెన్ దర్శిరెడ్డి ప్రసాద్ కోరారు.

అనంతగిరి ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఎత్తివేతకు నిరసనగా మండల కేంద్రంలో ఆర్ఐఓ దిష్టిబొమ్మను విద్యార్థులు తగులబెట్టారు. అనంతగిరి పరిక్ష కేంద్రంలో మాసిరాతలు జరుగుతున్న దాఖలాలు లేవని. ఆ షాక్తో కేంద్రాన్ని ఎత్తి వేయడం సమంజసం కాదని అన్నారు. ఒక గిరిజన అధికారి అయి ఉండి గిరిజనులు విద్యార్థులు కష్టాలు తెలుసుకోక పోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ నాయకులు నాగులు, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

29సార్లు దిల్లీకి వెళ్లినా..
అన్ని సమస్యల్లో అండగా నిలిచినా అన్యాయమే

కలిగిన పార్టీ అని గుర్తు చేసిన చంద్రబాబు... అనవసరంగా ఎప్పుడూ ఒకరిని నిందించబోమన్నారు. అందుబాటులో ఉన్న పార్టీ నేతలు, మంత్రులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నోట్ల రద్దు, ఇతరత సమస్యలు తలెత్తినప్పుడు కేంద్రానికి అండగా నిలిచామన్నారు. రాష్ట్ర విభజన వల్ల చాలా నష్టపోయామని..., అందుకు తగ్గ న్యాయం జరగాల్సిందేనన్నారు. పార్లమెంట్ సమావేశంలో పార్టీ ఎంపీలు బాగా పనిచేసి ఏపీ సమస్యను దేశస్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. రానున్న రోజుల్లోనూ ఇదే పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రంతో మిత్రపక్షంగా కొనసాగుతోంది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని పదవుల కోసం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. పదవులకంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమన్న ఆయన..., వాజ్ పేయి హయాంలో తొమ్మిది కేంద్ర మంత్రి పదవులు ఇస్తామన్నా వెంటపడలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా కంటే ఎక్కువ ప్రయోజనాలు ప్యాకేజి రూపంలో ఇస్తామంటేనే ఆనాడు ఒప్పు కున్నామని.., ఈ విషయంపై నేతలంతా స్పష్టతతో ఉండాలని దిశానిర్ధేశం చేశారు.

వైసీపీ, బీజేపీ పొత్తు పై కథనాన్ని చదివి వినిపించిన చంద్రబాబు

సమన్వయ కమిటీ భేటీలో చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రం న్యాయం చేయకపోతే అంచెలంచెలుగా.. ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. కేడర్కు కూడా దీనిపై సంకేతాలు పంపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీపడలేదని, దీనిపై నాయకుల్లోనూ స్పష్టత ఉండాలన్నారు. ఎన్నికల తర్వాత మద్దతుపై బీజేపీ, వైసీపీ మధ్య ఒప్పందం కుదిరినట్టు.. ఆంగ్ల పత్రికలో వచ్చిన ఒక కథనాన్ని చంద్రబాబు సమావేశంలో చదివి వినిపించారు. వైసీపీ కుయుక్తులను ఎండగట్టాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. హైకోర్టు విభజనపై స్పష్టంగా ఉన్నామని, భవనాలు చూపించామని చెప్పారు. రాష్ట్ర హక్కులు.. ఆత్మగౌరవం కోసం రాజీపడేది లేదని, న్యాయం కోసం ఎంతదాకైనా వెళదామని నేతలతో చంద్రబాబు స్పష్టం చేశారు. కాపు రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రాన్ని ఒప్పిస్తామని, కేంద్రం అనుమానాలను బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివరిస్తారని, షెడ్యూల్-9లో కాపు రిజర్వేషన్ల బిల్లును పొందుపరచాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, కేంద్రంతో ఎలా వ్యవహరించాలనే అంశంపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. జిల్లాల టీడీపీ అధ్యక్షులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొననున్నారు.

టెట్ నిర్వహణపై మంత్రి గంటా వివరణ

15,605 (3.5 శాతం) మంది ఉన్నారని, వీరికి ఇప్పటికే ఆప్షన్ ఇచ్చే సదుపాయం కల్పించామని అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే 9,518 (61 శాతం) అభ్యర్థులు తిరిగి ఆప్షన్స్ ఇచ్చారని, మరో 6,087మంది శుక్రవారం సాయంత్రం కల్లా ఆప్షన్ ఇచ్చినట్లయితే వారికి కూడా మన రాష్ట్రంలోనే వారి ఆప్షన్స్ ప్రకారం సెంటర్లు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. ఆప్షన్స్ తిరిగి ఇచ్చిన అభ్యర్థులకు మార్చి2న పరీక్ష నిర్వహిస్తారు. 805 మంది అభ్యర్థులకు వారు కోరిన ఆప్షన్స్ ప్రకారం కాకుండా వేరే పరీక్షా కేంద్రాలు కేటాయించడం జరిగింది. వీరికి కూడా తిరిగి ఆప్షన్ కోరుకునే అవకాశం ఇచ్చారు. ఇక నుంచి ఎలాంటి సమస్య రానీయకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో సెంటర్ల పర్యవేక్షణపై ద దృష్టి సారించాలని సూచించారు. ఇంత పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ఆన్లైన్లో పరీక్ష నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి. ఇది మంచి పరిణామని అయితే ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సెంటర్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో కంప్యూటర్లను, బ్యాకప్ పరిశీలించాలని, ట్రయల్ రన్ నిర్వహించాలని స్పష్టం చేశారు. దీనిపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీల సంయుక్త పర్యవేక్షణలో తనిఖీలు వుంటాయని మంత్రి గంటా తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 4,46,833 దరఖాస్తు చేసుకోగా.. 3,83, 204 (85.76శాతం)అభ్యర్థులు ఇప్పటివరకు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 183 కాగా ఇందులో 159ఏపీలోనూ, మిగతా 24కేంద్రాలు ఇతర రాష్ట్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో హైదరాబాద్ (7), బెంగళూరు (10), చెన్నై (7) ఉన్నాయన్నారు. సగటున రోజుకు 52వేల మంది టెట్ పరీక్ష రాయనున్నారని, ప్రతి సెషన్కు 26వేల మంది అభ్యర్థులు పరీక్ష రాస్తారని మంత్రి గంటా తెలిపారు.

బాబు హయాంలో మహిళలపై వేధింపులు

జరుగుతున్నాయి. బాబుకు సంబంధించిన ఎమ్మెల్యే ఇసుకను దోచుకుంటూ అడ్డుతగిలిన ఓ మహిళా ఎమ్మార్వోను జుట్టుపట్టుకు ఈడ్చాడు. ఆ దాడికి చింతమనేనిని అప్పుడే ఎన్కౌంటర్ చేయాల్సింది పోయి.. అతనిపై కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యేను నాలుగు తన్నులు తన్ని జైల్లో పడేసి ఉంటే.. రాష్ట్రంలో మహిళలపై ఇలాంటి అకృత్యాలు మళ్లీ జరిగేవి కావు. ఆ ఎమ్మెల్యేను ప్రభుత్వం వదిలేయడం వల్లే ఇంకా మహిళలపై దాడులు జరగుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో బెల్టు షాపులు రద్దు అని చంద్రబాబు ఊరూరా చెప్పారు. ఇవాళ ప్రతి గ్రామంలో కూడా మినరల్ వాటర్ ప్లాంట్ ఉందో లేదో కానీ బెల్టు షాపు లేని గ్రామం లేకుండా చేశారు. ఫోన్ కొడితే మద్యం ఇంటికొచ్చే హైటెక్ పాలనను సాగిస్తున్నారు. ఏటా మద్యం వినియోగం 20 శాతం పెరుగుతోంది. ఆర్థిక చిక్కుల్లో పడిన డ్రాక్వా సంఘాల రుణాలను అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని అన్నారు. ఇంకా చంద్రబాబు ఇచ్చిన ఇలాంటి హామీలు చెప్పుకుంటూ పోతే నాలుగు పేజీలు ఉన్నాయి. ఏడాదిలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఒక్కసారి మీ గుండెల మీద చేతులు వేసుకుని చెప్పమని అడుగుతున్నా. ఏ ఒక్కరూ కూడా సంతోషంగా లేని పరిస్థితి. రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తానన్నారు ఈ పెద్ద మనిషి. రైతు రుణాలు, పాడుపు సంఘాలకు ఇవ్వాల్సిన డబ్బులను బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీంతో బ్యాంకులు వడ్డీలేని రుణాలను ప్రజలకు ఇవ్వడం లేదు. రేపు మన అందరి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఏం చేయబోతున్నాం అన్న విషయం చెబుతున్నా. అక్కచెల్లమ్మలకు పాడుపు సంఘాల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తాం. నాలుగు దఫాల్లో ఆ డబ్బును నేరుగా మీ చేతికే ఇస్తాం. బ్యాంకులకు ఇవ్వం. రెండో వైపున ఇవాళ చంద్రబాబు హయాంలో సున్నా వడ్డీ పథకం అమలు కావడం లేదు. సున్నా వడ్డీ పథకం మనకు కావాలి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పాడుపు సంఘాలు బ్యాంకులకు చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రతి ఏడాది కచ్చితంగా కడతామని చెబుతున్నాం. ప్రతి ఒక్కరూ లక్షాధికారి కావాలన్నదే నాన్నగారి కల. అందుకు సున్నా వడ్డీ రుణాలను మహిళలు వినియోగించుకోవాలి. ఇవాళ మన పిల్లల్ని ఇంజనీర్లుగా, డాక్టరు చదువులు చదివించాలంటే భారీగా ఖర్చు అవుతోంది. ప్రభుత్వం రూ. 35 వేలు ముష్టివేసినట్లు ఇస్తోంది. ఫీజులు చూస్తే లక్ష పైన ఉన్నాయి. మిగిలిన డబ్బు ఎక్కడి నుంచి తెస్తారు తల్లిదండ్రులు. ఏటా అంత ఖర్చు పెట్టాలంటే కుటుంబాలపై పెనుభారం పడుతుంది. అప్పులు చేసి పిల్లల్ని చదివిస్తున్నారు చాలా మంది తల్లిదండ్రులు. పేదరికం నుంచి మన కుటుంబాలు బయటపడాలంటే మన పిల్లల్లో ఒక్కరన్నా ఇంజనీర్లు, డాక్టర్లు కావాలి. అప్పుడే వాళ్లకు జీతాలు వేలల్లో వస్తాయి. అలాంటప్పుడే పేదరికం నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉంటుంది. మన ప్రియ నేత వైఎస్ తన హయాంలో ప్రతి ఒక్క కుర్రాడిని చదివించారు. ఇవాళ ఆ పరిస్థితి పోయింది. రేపొద్దున దేవుడు ఆశీర్వదించి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంజనీరింగ్, డాక్టర్ ఇలా ఏ చదువైనా ప్రభుత్వమే చెప్పిస్తుంది. ఫీజులకు ఎన్ని లక్షలైనా భరిస్తాం. మీ పిల్లల్ని ఇంజనీర్లు, డాక్టర్లు చేయడమే కాదు. హాస్టల్స్లో ఉండి చదవడానికి ప్రతి పిల్లాడికి, ప్రతి పాపకు సంవత్సరానికి 20 వేలు ఇస్తాం. పిల్లలు గొప్పగా చదవగలుగుతారు. పెద్ద చదువులకు పిల్లల కింది చదువులు బలంగా ఉండాలి. చిట్టిపిల్లల్ని బడికి పంపించినందుకు తల్లులకు సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తాం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీలో 32 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారు. అక్షరాస్యతను పెంచడానికి ఈ కార్యక్రమం చేపడతాం. ఆ రోజు ఎన్నికలప్పుడు ఇల్లు కట్టిస్తానన్నాడు బాబు. ఒక్క ఇల్లూ కట్టించలేదు. ఒకవేళ కట్టించిన ఒకటీ, రెండు ఇళ్లను జన్మభూమి కమిటీలు పంచుకున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి, మహిళ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తాం. అవ్వతాతల పరిస్థితి దారుణంగా ఉంది. జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తే తప్ప పింఛన్ రావడం లేదు. ఓట్లేసే వారికే పెన్షన్ ఇస్తున్నారు. దేవుడి దయ వల్ల రేపు మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చేస్తాను. ఎస్సీ, ఎస్టీ, బీసీలు మైనార్టీలకూ చెబుతున్నా. పింఛన్ను రూ. 2 వేలకు పెంచుతాం. పింఛన్ అందే వయసును 45కు కుదిస్తామని చెబుతున్నా.

యూపీఏ నిర్వాకాలు బయటపడుతున్నాయి

ఇది తమ బ్యాంకులోని ఓ శాఖలో జరిగిందని, ఈ సంక్షోభం నుంచి అధిగమిస్తామని స్పష్టం చేశారు.

నీరవ్ కుటుంబం ముందుగానే పలాయనం చిత్తగించింది

రూ.11,300 కోట్ల మేరకు బ్యాంకులను మోసగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నీరవ్ మోదీ చాలా ముందుగానే జాగ్రత్తపడ్డారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు గత నెల మూడో వారంలో ఈ కుంభకోణం గురించి తెలుసుకుంది. మూడు, నాలుగు రోజులు అంతర్గతంగా దర్యాప్తు చేసింది. గత నెల 29న సీబీఐకి ఫిర్యాదు చేసింది. సీబీఐ జనవరి 30న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నీరవ్ గత నెల ఒకటినే విదేశాలకు పలాయనం చిత్తగించారని సమాచారం. ఆయన ప్రస్తుతం స్విట్జర్లాండ్లో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. రూ.280 కోట్ల మోసం జరిగినట్లు ఆయనపై పీఎన్బీ సీబీఐకి ఫిర్యాదు చేసింది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం నీరవ్ సోదరుడు నిషాల్కు బెల్జియన్ పౌరసత్వం ఉంది. ఆయన కూడా గత నెల ఒకటినే దేశం విడిచి వెళ్ళిపోయారు. నీరవ్ భార్య అమికి అమెరికా పౌరసత్వం ఉంది. నీరవ్ వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీ. అమీ గత నెల 6న విదేశాలకు వెళ్ళిపోయారు. వీరిపై లుక్ ఔట్ సర్క్యులర్ను సీబీఐ జారీ చేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.280 కోట్ల మోసం జరిగినట్లు జనవరి 29న సీబీఐకి ఫిర్యాదు చేసింది. 15 రోజుల తర్వాత అంటే ఈ నెల 13న రూ.11,000 కోట్ల కుంభకోణం జరిగినట్లు వేర్వేరు ఫిర్యాదుల్లో ఆరోపించింది.

మొదటి పేజీ తరువాయి

విభజన హామీల అమలు కోరుతూ
4న కొవ్వొత్తులతో నిరసన

సమావేశాలకు ఒకరోజు ముందు విశాఖ ఆర్కే బీచ్లో ఈ కొవ్వొత్తుల మహా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులను స్వయంగా వెళ్లి ఆహ్వానించాలని కొణతాల యోచిస్తున్నారు. విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల సాధనే లక్ష్యంగా ఈ పోరాటం సాగుతుందని తెలిపారు. ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ, ప్రత్యేక రైల్వే జోన్, రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు, ఎయిమ్స్ ఆసుపత్రి, విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, విశాఖ మెట్రో రైలు, ఒడిశాతో ఉన్న జలవివాదాల పరిష్కారం వంటి హామీల సాధనే లక్ష్యంగా మహా నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర విభజన హామీల అమలు కోసం అన్ని పార్టీలను ఒకే తాటిపై తెచ్చేందుకు ఉత్తరాంధ్ర చర్చావేదిక ఆహ్వానం పంపుతుందని తెలిపింది. కొవ్వొత్తుల మహా ప్రదర్శనలో అన్ని రాజకీయ పార్టీలను భాగస్వాములను చేస్తున్నప్పటికీ ఆయా పార్టీలేవీ తమ జెండాలను ప్రదర్శించకూడదనే షరతులు విధించింది. ఈ కొవ్వొత్తుల మహా ప్రదర్శనలో పాల్గొనే వారంతా ఎవరికి వారే స్వచ్ఛందంగా కొవ్వొత్తులు తెచ్చుకునేలా పిలుపునివ్వాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక నిర్ణయించింది. కేంద్ర హామీల అమలుతో పాటు రాష్ట్ర వార్షిక బడ్జెట్లోనూ ఉత్తరాంధ్ర వాటా కోసం ఈ ప్రదర్శన ద్వారా ఒత్తిడి తేవాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక నాయకులు భావిస్తున్నారు.

చేసిన మేలు మరిచిన టీడీపీ

ఉన్న ఆంధ్రప్రదేశ్ను ఎన్నో రకాలుగా కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకంటే కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్కే అధికంగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాను కల్పించిన ఘనత బిజెపిదేనని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ప్రచారం లేకుండా ఆ పథకాలన్నీ తమవిగా చెప్పుకుంటున్నారే తప్ప కేంద్ర ప్రాధాన్యతను గుర్తించడం లేదని విమర్శించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు విడుదల చేసిన 27 పేజీల ప్రకటనలో పేర్కొన్న ప్రతీ అంశానికీ కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే అందరం సమైక్యంగా ఉండి సమన్వయంతో ముందుకు వెళుతున్నామన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పూర్తి కాకపోవడానికి 2013లో వచ్చిన కేంద్ర చట్టమేనని ఆయన గుర్తుచేశారు. కొత్త అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తయారు చేయలేదని, పోలవరం ఎడమ కాలువ నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు. ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీ ఇస్తామన్న వాటిలో భాగంగా ఇపిఎలో ఇవ్వాలని, అయితే దీనిని పాత ప్రాజెక్టులకు వర్తింప జేయాలని ఏపీ ప్రభుత్వం కోరుతోందని ఈపీఏలు ఇవ్వాలంటే ప్రపంచ బ్యాంకు వంటివి అంగీకరిస్తేనే ఇది సాధ్యమౌతుందని అన్నారు. రాజధాని అమరావతి డీపీఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇంతవరకు అందజేయలేదని, అయినా 2,500 కోట్ల రూపాయలు రాజధాని నిర్మాణానికి కేటాయించామని, కేటాయించిన నిధులలో 15 వందల కోట్ల రూపాయలు అమరావతి నుండి గుంటూరు వరకు అండర్ గ్రౌండ్ డైనేజీకే ఉపయోగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా విభజన జరిగిన రాష్ట్రాలకు రూ. 500 కోట్లకు మించి నిధులు ఇవ్వలేదని, ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్నో రకాల పథకాలు, వివిధ రూపాయలలో ధన సహాయం ఇస్తుంటే లెక్కలు తేల్చలేని తెలుగుదేశం ప్రభుత్వ పెద్దలు బిజెపిపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా చేసిన మేలును గుర్తించి మిత్రధర్మాన్ని పాటిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పసుపు పెద్దలు స్వప్రయోజనాల కోసం ఊసరవెల్లి రాజకీయాలు చేస్తేమాత్రం చూస్తూ ఊరుకునేది లేదని తమ మంచితనాన్ని చేతకాని తనంగా తీసుకోవద్దని ఎమ్మెల్సీ మాధవ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో భాజపా నగర అధ్యక్షుడు డి. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో చిన్నారులపై కాల్పులు

17 మంది విద్యార్థులు మృతిచెందారు. మరో 14 మంది గాయపడ్డారు. నిందితుడిని అదే స్కూల్కు చెందిన పూర్వ విద్యార్థి నికోలస్ క్రూజ్ (19)గా పోలీసులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకున్నారు. కాల్పుల్లో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కడికక్కడ రక్తధారలతో పాఠశాల ఆవరణ అంతా భీకరంగా మారింది. కాల్పుల నుంచి తప్పించుకునేందుకు అక్కడివారు భయంతో నలుదిక్కులకూ పరుగులు తీశారు ఈ స్కూల్లోనే చదువుతున్న నికోలస్ను కొద్దిరోజుల క్రితం యాజమాన్యం సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. తనను సస్పెండ్ చేశారన్న కోపంతోనే నిందితుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు సమాచారం. పాఠశాలలోకి ప్రవేశించిన వెంటనే విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడిన దుండగుడు.. అడ్డుకోవడానికి ప్రయత్నించిన ముగ్గురిని కాల్చేశాడు. అనంతరం పాఠశాలలోని ఫైర్ అలారం మోగించాడు. దీంతో ఏదో జరిగిందన్న ఆందోళనతో అందరూ ప్రవేశ ద్వారం వైపు పరిగెత్తుకుంటూ వచ్చారు. అక్కడే కాచుకుని ఉన్న నికోలస్.. వారిపై విచక్షణా రహితంగా కాల్పేశాడు. కాల్పుల సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకోవడంతో దుండగుడు పాఠశాల భవనంలో దాక్కున్నాడు. అనంతరం పోలీసులపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో పోలీసులు కూడా దుండగుడిపై ఎదురు కాల్పులకు దిగారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ట్రంప్ దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

విజయభాను సంపాదకీయం

నీటికొరత

ప్రజల సంక్షేమం, సమాజ భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలె. దక్షిణాఫ్రికాలోనే కాదు, మన తెలంగాణ రాష్ట్రానికి కూడా ఇది వర్తిస్తుంది. వర్షపు నీటిని ఒడి సిపట్టి జలాశయాలలో నిలువ చేసుకోవడం ఎంతో అవసరం. కోట్లాది మంది జనాభాకు ప్రస్తుత అవసరాలు తీర్చడమే కాదు, భవిష్యత్ తరాలకు కూడా కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలె. దీర్ఘకాలిక వ్యూహంతో నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టడం, జలాశయాలు నిర్మించుకోవడం తప్పనిసరి అని అందరూ గ్రహించాలె. దక్షిణాఫ్రికా దేశంలోని కేప్‌టౌన్ నగరం నీటికొరతను ఎదుర్కొంటున్న తీరు ప్రపంచ దేశాలకు ఒక హెచ్చరిక. మూడేండ్లుగా తీవ్ర దుర్భిక్షం నెలకొనడంతో, జలాశయ నీళ్ళు అడుగంటాయి. దీంతో కేప్‌టౌన్ నివాసులు రోజు వారీ అవసరాలకు తగినంత నీటిని కూడా పొందలేని దుస్థితి ఏర్పడ్డది. ఈ నేపథ్యంలో జూన్ నెల నుంచి రేషన్ ద్వారా నీటిని తెచ్చుకునే దుస్థితి ఏర్పడుతున్నది. ఇక ఆ రోజు నుంచి నల్లాలలో నీళ్ళు రావు. నగరంలో అక్కడక్కడా నీటి సరఫరా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. పొద్దునే వెళ్ళి క్యూలో నిలబడి నీళ్ళు తెచ్చుకోవలసి వస్తున్న ది. అయినా ప్రభుత్వం మనిషికి రోజుకు 25 లీటర్లు మాత్రమే ఇస్తున్నది. ప్రభుత్వం మొదట ఏప్రిల్ 28ని డే జీరోగా ప్రకటించి, నీటికొరతకు సిద్ధపడమని వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తమై నీటి పొదుపును మొదలుపెట్టారు. వ్యవసాయానికి కూడా నీటి వినియోగం తగ్గించారు. దీంతో స్థానిక ప్రభుత్వం డే జీరోను జూన్ పదకొండుకు జరిపింది. ప్రజల నీటి పొదుపు, లభ్యతలో మార్పు వచ్చే కొద్దీ డే జీరోను అధికారులు ముందుకు వెనక్కు జరుపుతూనే ఉన్నారు. ఇవాళ కేప్‌టౌన్ ఎదుర్కొంటున్న విషమ పరిస్థితి భవిష్యత్తులో ప్రపంచంలోని పలు నగరాలకు తప్పదని అంటున్నారు. బీబీసీ కథనం ప్రకారం కేప్‌టౌన్ తరహాలో లండన్, మాస్కో సహా ప్రపంచంలోని పదకొండు నగరాలు నీటి కొరతను ఎదుర్కోబోతున్నాయి. వీటిలో బ్రెజిల్ ఆర్థిక రాజధాని అయిన సావో పాలో మొదట ఉండగా, బెంగళూరు రెండవ స్థానంలో ఉన్నది. మన దేశంలో బెంగళూరుతో పాటు పలు ప్రాంతాలు నీటికొరతను ఎదుర్కొంటున్నాయి. వెంటనే అప్రమత్తం కాకపోతే ముందు వెనుకగా అన్నిటికీ ఇదే గతి పట్టవచ్చు. ఒకప్పుడు తెలంగాణలో, విదర్భలో కరువు ఎంత విలయాన్ని సృష్టించిందో తెలిసిందే. పశ్చిమ మహారాష్ట్ర నుంచి అదే రాష్ట్రంలోని లాతూరుకు మంచి నీటిని రైలు వాగన్లలో తరలించవలసి వచ్చింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు వెల్లడించిన వివరాల ప్రకారం- భారత్‌లో 2030 నాటికి యాభై శాతం నీటి కొరత ఉంటుంది. బెంగళూరులో 1970 దశకంలో 285 జలాశయాలు ఉంటే, ఇప్పుడు 194కు తగ్గిపోయాయి. కొత్త నిర్మాణాలు చేపడుతున్నా, మంచినీటి, మురికినీటి పారుదల ఏర్పాట్లు తగినట్టుగా లేవు. మంచినీళ్ళలో సగం వృథాగా పోతున్నాయని అధ్యయనంలో వెల్లడైంది. దేశంలోని మిగతా నగరాల పరిస్థితి ఏమంత గొప్పగా లేదు. అభివృద్ధి పేర ప్రకృతి నిధ్వంసం చేయడం, పర్యావరణానికి హాని కలిగించడం వల్ల ఆ ఫలితాలను అనుభవించవలసి వస్తున్నది. కేప్‌టౌన్ నీటి కరువుకు గురవడానికి కారణం వాతావరణ మార్పు కారణమైనప్పటికీ, సకాలంలో స్పందించి చర్యలు తీసుకుంటే, ఇంత సంక్షోభం వాకిట్లకు వచ్చి నిలువకపోయేది. దక్షిణాఫ్రికాలోని రాజకీయ నాయకుల సంకుచిత విధానాలు ఈ సంక్షోభా న్ని తెచ్చిపెట్టాయి. కేంద్రంలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రతిపక్ష కూటమి డెమొక్రాటిక్ అలయన్స్ చేతిలో ఉన్నాయి. కేప్‌టౌన్ పరిస్థితి దారుణంగా ఉన్నదని, తగు చర్యలు తీసుకోవాలని ఎంత కోరినా కేంద్రం సహకరించలేదు. ఉదాహరణకు- కనీసం ప్రకృతి బీభత్సంగా ప్రకటిస్తే, ఇతర నిధులను నీటి ఏర్పాట్ల వైపు మళ్ళించవచ్చు. ఇటువంటి ఏ విజ్ఞప్తినీ కేంద్రం పట్టించుకోలేదు. చివరికి ఆ ఫలితాన్ని ప్రజలు అనుభవిస్తున్నారు. ప్రజల సంక్షేమం, సమాజ భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించా లె. దక్షిణాఫ్రికాలోనే కాదు, మన తెలంగాణ రాష్ట్రానికి కూడా ఇది వర్తిస్తుంది. వర్షపు నీటిని ఒడి సిపట్టి జలాశయాలలో నిలువ చేసుకోవడం ఎంతో అవసరం. కోట్లాది మంది జనాభాకు ప్రస్తుత అవసరాలు తీర్చడమే కాదు, భవిష్యత్ తరాలకు కూడా కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త లు తీసుకోవాలె. దీర్ఘకాలిక వ్యూహంతో నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టడం, జలాశయాలు నిర్మించుకోవడం తప్పనిసరి అని అందరూ గ్రహించాలె. తెలంగాణ ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రం లో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం. కరువు, నీటి కొరత వల్ల మనుషులు, గొడ్డుగోదా మలమల మాడిన రోజులున్నయి.

చంద్రబాబుది దగాకోరు పాలన

ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

విజయనగరం: ప్రస్తుతం నవ్యాంధ్ర ప్రదేశ్‌లో సాగు తున్నది ప్రజావంచన, దగాకోరు పరిపాలనగా సాలూరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ కేంద్ర పాలక మండలి సభ్యుడు పీడిక రాజన్నదొర తెలిపారు. గురువారం పాచిపెంట మండలంలో గల మోసూరు పంచాయతీ పరిధి గ్రామాల్లో రచ్చబండ, ప్రజా సంకల్పయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మోసూరులో నిర్వహించిన బహిరం సభలో ప్రసంగిస్తూ గత సర్వత్రిక ఎన్నికల్లో ప్రజలను అబద్దపు హామీలు ప్రకటించి రైతులు మహిళలు, చేతి వృత్తులతో పాటు న్ని వర్గాల వారిని దగాచేసి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకి పదవి సొంత అయిన తర్వాత తన దగా పాలనకు మళ్లి తెరలేపారని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం విక్రయించాల్సిన నిత్యవసర సరుకులు నేడు కానరాలేదని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రభుత్వ ఇళ్లు బహిరంగ అమ్మకాలు : ప్రజల ముఖ్యమంత్రిగా జనాధరణ పొందిన నాయకుడు దివంగత రాజశేఖరెడ్డి కాగా ఇందిర గ్రామాలు పేరుతో ప్రతి పేదవాడికి పక్క ఇళ్లు మంజూరి జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పచ్చచొక్కాలు వేసుకున్న వారికి కూడా జన్మభూమి కమిటీ సభ్యులు ద్వారా ఇంటికి 20వేలు వరకు వసూలు చేసి ప్రభుత్వ పథకాలతో వ్యాపారం చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. నవరత్నాలు పథకాలు అమలు జరిగితే ప్రతి రైతుకి ఏటా ఉచిత పెట్టుబడులు కింద 12500 రూపాయలు, డ్వాక్రా మహిళలుకి వడ్డీలేని రుణాలు ప్రాధమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ఇంటిలో ఇద్దరు పిల్లలకి అమ్మఒడి పధకం కింద నెలసరి నగదు ప్రోత్సాహకాలు మంజూరి జరుగుతాయని ఎస్టీ, ఎస్సీ, బిసి మైనార్టీ వర్గాలు వారుకి 45 సంవత్సరాలు నిండితే నెలసరి 2వేల రూపాయలు పించను ఇతర వర్గాల వారికి 60 సంవత్సరాలుకి పించను మంజూరి జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలు నాయుడు అధ్యక్షత వహించి ప్రసంగించారు. పార్టీ జిల్లా కార్యదర్శి డోల బాబ్జీ ప్రసంగిస్తూ ప్రజా సమస్యలు పరిష్కారానికి పూర్వ వైభవం రానుందని జిల్లాలో బొత్స సత్తిబాబు వైకాపా పగ్గాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలోగండిపల్లి రాము,సలాడి అప్పలనాయుడు, మోసూరుకి చెందిన యువనేత చల్లా కనకారావు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తట్టికాయల గౌరీశ్వరరావు, పద్మాపురం, పాంచాళి, రాయిగుడ్డివలస సర్పంచ్‌లు పాచిపెంట వీరంనాయుడు, శానాపతి నారాయణరావు, చింత సీతయ్య, పార్టీ నాయకులు కలువలపల్లి పెద్దిబాబు, మాజీ ఎంపిపి కిర్ల రామకోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి తెలుగు సోములు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో గల వీధుల్లో పాదయాత్ర ద్వారా ప్రచారం నిర్వహించారు. అలాగే పంచాయతీలో గల సురగడవలస, గంగన్నదొర కోనవలస తదితర గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉపాధి బకాయిలు వెంటనే చెల్లించాలి

దేవరాపల్లి : మండలంలోని ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకా యిలను వెంటనే విడుదల చేయా లని వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ .రాజు , కేవీపీస్ జిల్లా నాయకులు కాటపల్లి అప్పారావు డిమాండు చేశారు. దేవరపల్లిలోని ఉపాధి కూలీలతో గురువారం వారు మాట్లాడారు. గతంలో పని చేసిన కూలీలకు సుమారు 34 లక్షలు చెల్లించాల్సి ఉండగా నేటికి ఆ సొమ్మును చెల్లించుకపోవడం అన్యాయమన్నారు .ప్రస్తుతం పనులు చేస్తున్న కూలీలకు 15 రోజులు మించ కుండానే బిల్లులు చెల్లించాలని వారు కోరారు.

వాడచీపురుపల్లిలో బండారు కరాటే ట్రోఫీ

అవిష్కరించిన ఎమ్మేల్యే బండారు

పరవాడ: పరవాడ మండలము వాడచీపురుపల్లి గ్రామంలో వెలసిన కొర్కెలు తీర్చే కల్పవల్లి, ప్రజల ఆరాధ్య దేవతైన శ్రీరామచంద్రమ్మ ఉత్సవాలు ఈనెల ఇరవైతేదీన అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. అందులో భాగంగా ఈనెల 18వతేదీన బండారు కరాటే పోటీలను నిర్వ హించనున్నామన్నారు. ఈ మేరకు పోటీలకు సంబంధించిన ట్రోఫీని వెన్నెలపాలెంలో తన స్వ గృహంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి మరియు పరవాడ ఎంపీపీ మాస వరపు అప్పల నాయుడుల చేతులు మీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా బండారు మాట్లా డుతూ ప్రతి ఏడాది లాగా ఈఏడాది కూడా అంగరంగ వైభవంగా రామ చంద్రమ్మ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పండగలు మనసంస్కృతి, సంప్రదా యాలను అద్దం పడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇంటర్వ్యూలు

సబ్బవరం: సబ్బవరం మండలంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి బ్యాంకు రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారికి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు తమ కార్యాలయంలో గురువారం విలేకర్లకు తెలిపారు.

మండల అభివృద్ధి అధికారి ఎస్.కె.బాబూరావు మాట్లాడుతూ రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ, రేషన్, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం జెరాక్స్‌లు, అసలు ధృవపత్రాలు తప్పకుండా తెచ్చుకోవాలన్నారు.

ఎంపీపీ
గొర్లె ఉమామహేశ్వరరావు

ఈ నెల 17న 13వ వార్షికోత్సవం

కొయ్యూరు : శ్రీశ్రీశ్రీ షిర్డిసాయిబాబా ఆలయం శింగవరం నందు ఈ నెల 17శనివారం 13వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. గణపతి హోమం, సాయి గాయత్రి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు దంపతులు పాల్గొనా లని కోరారు. బాబా వారి పల్లకీ సేవ, భజనా కార్యక్రమాలు నిర్వహించున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. కావున భక్తులు వచ్చి బాబా వారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

సమయం

మర్రిచెట్టు

ఊడలు నాటే మర్రిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంభీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభిష్టంపై - భూస్థాపితం తథ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మర్రివిత్తువై ఇంతింతై
అంతై మర్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

రచయిత
యల్.సిద్ధూ

పంచాంగం

మాసం : మాఘ; తిథి: ఫాల్గుణ శుద్ధ పాడ్యమి తె.3.13; ధనిష్ఠ ఉ.9.05; సా.వ.4.51ల 6.35

శుక్రవారం
16-02-2018

మేషం : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపా రాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

వృషభం : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

మిథునం : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

కర్కాటకం : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

సింహం : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయా ణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

కన్య : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

తుల : స్త్రీలతో కలహాములు, అన్ని కార్యముల యందు విఘ్నవ యులు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

వృశ్చికం : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

ధనుస్సు : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయా సలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మకరం :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

కుంభం : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి.ఇతరుల విషయాల్లో అతిగా వ్యవహరించటం వల్ల మాటపడక తప్పదు. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

మీనం : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో

వేంకటేశ్వరుని సత్య లీలలు..

సంకీర్తన

నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయన కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వామికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసులోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణ యించమని భృగుమహర్షిని పంపుతారు. అరి కాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అందిస్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నారు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయించి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరించింది. భృఎఎగు రాక వారిని ఆటంక పరచ లేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించ లేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుం డవని శపించిన భృగువు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వ తులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద గ్రణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించ లేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలక రించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకు వతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమే శ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణు లు చదరంగ వినోదంలో ఉన్నారు. సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల



హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగతిలోల యించి ఉన్నారు. వైకుంఠంలో లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్ర హం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణు వు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డ ణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వా డు శ్రీహరి.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు విశాఖ నగరం సన్నద్ధం

జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: స్వచ్ఛ భారత్ మిషన్, కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు అన్ని విధాల విశాఖ నగరం సన్నద్ధంగా ఉన్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2015 సంవత్సరంలో ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో 205వ ర్యాంకు, 2016లో 5వ ర్యాంకు, 2017లో 3వ ర్యాంకు సాధించినట్లు వివరించారు. 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ప్రథమ స్థానం పొందడానికి జివిఎంసి సర్వసన్నద్ధమైంది. నగరంలో ఎటు చూసినా పరిశుభ్రత, మరుగుదొడ్ల ఏర్పాటు, నిర్వహణ విశాఖకు స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలను తు.చ.తప్పకుండా అనుసరించడం ముదావహం. మరుగుదొడ్లను ఆధునికీకరించడం, పిల్లలు, వికలాంగులు, వృద్ధులు వినియోగించుకొనేలా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మరుగుదొడ్ల పనితీరును పరిశీలించడానికి టాబ్లెట్ పిసిలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర మిషన్ అందజేసిన రూ. 60 కోట్ల విలువైన 20 పెద్ద కాంపాక్టర్స్, 50 మినీ కాంపాక్టర్స్, 800 వరకు కంపాక్టర్ బిన్స్, రోడ్లు ఊడ్చడానికి అత్యాధునిక స్వీపింగ్ మెషిన్లు, మినీ స్వీపింగ్ మెషిన్లు వినియోగిస్తున్నారు.

ప్రజలలో అవగాహన పెంపొందించి, చైతన్యవంతం చేయడానికి స్వచ్ఛ అంబాసిడర్లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, కాలనీ సంఘాలు తదితరులతో సమావేశాలు నిర్వహించడం ద్వారా భాగస్వామ్యులను చేశారు.

గతంతో పోల్చితే బహిరంగ మల, మూత్ర విసర్జన జరగకుండా మరుగుదొడ్లు దోహదపడ్డాయి. జి.వి.ఎం.సి నిర్వహిస్తున్న చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలను సర్వే బృందాలు పరిశీలిస్తాయి. అనంతరం హోటల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్‌లను సందర్శించి పరిశుభ్రతపై అవగాహన, ప్రజల భాగస్వామ్యంపై వివరాలు సేకరిస్తారు.

గత ఏడాదిలో మూడవ ర్యాంకు సాధించిన జి.వి.ఎం.సి. 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలను తు.చ.తప్పక నిర్వహించినందున, స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించిన 43 అంశాలను నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకున్నందున ఉత్తమ- ప్రథమ ర్యాంకు సాధనపై ఆశాభావం వ్యక్తం చేశారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాఖపట్నం : ప్రముఖ సంఘసేవకులు, స్నేహజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ గురువారం 23వ వార్డులో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక రంగిరీజు వీధి రామచంద్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలా మంది పేద విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు కొనుక్కోలేక చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకే ఏడాదికి రెండు పర్యాయాలు పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని ఇవ్వడానికి తమ సంస్థ నిర్ణయించి ఈ పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని జహీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమంది రామారావు, చెల్లా శిరీష్ కుమార్, షేక్ షఫీవున్, నూకరాజు, అప్పారావు, అప్పలరాజు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీరాం' బాధితులకు సత్వర న్యాయం చేయాలి

విశాఖపట్నం : విశాఖలో సొంత ఇల్లు అంటే సుసాధ్యమే.. అతి తక్కువ ధరలలో.. అతి తక్కువ సమయంలో విశాఖ రూరల్ ఎండాడ పరిధిలో ఇల్లు నిర్మించి ఇస్తామని కొనుగోలుదార్లను మోసం చేసి వారి వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసింది శ్రీరాం ప్రాపర్టీస్ యాజమాన్యం. తీరా ఇల్లు ఇవ్వడంలో జాప్యంపై కొనుగోలుదార్లు ప్రశ్నిస్తుంటే చూద్దాం.. చేద్దాం.. అని యాజమాన్యం నీళ్ల నములుతోందని సిపిఐ(ఎం) విమర్శిస్తోంది. గురువారం సిపిఐ(ఎం) కార్యదర్శి రంగారావు, ఇతర సభ్యులు జిల్లా కలెక్టర్‌ను వారి కార్యాలయంలో కలిసి బాధితుల తరఫున వినతిపత్రాన్ని సమర్పించారు.

శ్రీరాం ప్రాపర్టీస్ సంస్థ కొనుగోలుదార్లకు ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి కాలయాపన చేయడాన్ని దుయ్యబడుతోంది.

డబ్బులు ముందుగా వసూలు చేసి నాలుగేళ్లయినా ఇళ్లు నిర్మించి ఇవ్వకపోవడం అన్యాయమని దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ విషయమై జివిఎంసి, పుడా అధికారులు తక్షణ చర్యలు చేపట్టి శ్రీరాం ప్రాపర్టీస్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

స్వచ్ఛభారత్ సేవలను మరింత బలోపేతం చేయాలి

ఆడారి కిషోర్‌ను అభినందించిన ఎంపీ హరిబాబు

బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు ఆడారి కిషోర్‌ను గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, జమ్మూ & కాశ్మీర్, కేరళ, ఒడిస్సా తదితర రాష్ట్రాలలో నిర్వహిస్తూ విశాఖ నగర ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్న కిషోర్ అందరికీ ఆదర్శవంతుడు కావాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కేవలం ప్రభుత్వ కార్యక్రమాలలోనే కాకుండా ప్రైవేట్ సంస్థలతో పాటు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కూడా ముమ్మరంగా చేపట్టాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధనమైన దానిని ప్రజలకు వివరించాలని కోరారు. 365 రోజులు స్వచ్ఛ భారత్ పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

విశాఖపట్నం : స్వచ్ఛ భారత్ అంటే చెత్త ఎత్తి స్థలాన్ని శుభ్రం చేయడమే కాకుండా, ఎక్కడ పెడితే అక్కడ చెత్త వేయకూడదనే నినాదంతో స్వచ్ఛభారత్‌ను అమలు చేయాలని విశాఖ ఎంపీ హరిబాబు పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్‌ను స్వచ్ఛందంగా గత 365 రోజుల నుండి చేపేడుతున్న

నేడు అనకాపల్లికి ఫిల్మ్ హిస్టోరియన్ వి.ఏ.కె.రంగారావు రాక



అనకాపల్లి : బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రసిద్ధ రచయిత, సినీ, కళా, నాట్య, సంగీత, శిల్ప, సాహిత్య, విమర్శకులు, ఫిల్మ్ హిస్టోరియన్, సినీ పరిశ్రమ తొలి పీఆర్‌వో వి.ఏ.కె.రంగారావు శుక్రవారం సాయంత్రం 3-30 గంటలకు 75 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఎంతో మందికి విజ్ఞానాన్ని అందిస్తూ ఉపాధిని కల్పిస్తూ ఈ-గ్రంథాలయంగా తీర్చిదిద్దబడిన శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని సందర్శించనున్నారు. 1904 నుంచి 1973 వరకు సినీ పరిశ్రమ గ్రామ ఫోన్ 78 ఆర్ఆర్‌పీ 52,000 రికార్డులను సేకరించి ఈయన భారతదేశంలోనే గుర్తింపు పొందారు. గ్రామ ఫోన్ రికార్డుల్లో లక్షా 50 వేలకు పైగా పాటలున్నాయి. 1973 తర్వాత ఈయన వద్ద నగుమోము రికార్డులు కూడా ఉన్నాయి. ఈ సందర్భంగా 'సినీ, కళా, నాట్య, సంగీత, రచయిత, శిల్ప, సాహిత్యం' అంశాలపై ఆత్మీయ సమావేశం జరుగుతుందని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

రైల్వే ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు

అనకాపల్లి : ఆర్ఆర్‌బి (రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు)-ఏఎల్‌పీ, టెక్నీషియన్లు, గ్రూపు-డి పోస్టులకు జరుగు పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 18న ఆదివారం ఉదయం 9 గంటలకు అనకాపల్లిలోని శ్రీ గౌరీ గ్రంథాలయంలో జరుగుతుందని గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, ప్రోగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 75 ఏ ళ్ల ఘన చరిత్ర కలిగి ఎంతో మందికి విజ్ఞానాన్ని అందిస్తూ ఉపాధి శిక్షణా కేంద్రంగా పేరొందిన శ్రీ గౌరీ గ్రంథాయం ఆధ్వర్యంలో వరుణ్ స్టడీ సెంటర్ (విశాఖపట్నం) సహకారంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో రీజనింగ్, అర్థమెటిక్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్, జనరల్ సైన్స్, ట్రేడ్ సబ్జెక్టులు మొదలగు అంశాల గురించి ప్రాథమిక సమాచారం వివరించడం జరుగుతుందన్నారు. గత పోటీ పరీక్షల 'కొన్ని' ప్రశ్నాపత్రాలు ఉచితంగా అందజేస్తామన్నారు. సదస్సుకు విశిష్ట అతిథులుగా వరుణ్ స్టడీ సెంటర్ డైరక్టర్, జనరల్ అవేర్‌నెస్ లెజండ్, పి.అప్పలనాయుడు, పోటీ పరీక్షల శిక్షకులు కె.రాజేష్, వెంకటేష్ హాజరవుతారు. త్వరలో 91,502 వివిధ స్థాయిల రైల్వే ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు నిరుద్యోగులంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. పరీక్షల్లో విజయం సాధించేందుకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులంతా అవగాహన సదస్సుకు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 92471 87355, 92471 66511లను సంప్రదించాలని ఆ ప్రకటనలో వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'దేశం' పాలనలో రైతన్నకే తొలిప్రాధాన్యత

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం : విశాఖపట్నం : రైతులకు ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం మేలు చేస్తోందని, వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రంలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం, నీరు-చెట్టు, ఎన్టీఆర్ జలసిరి తదితర కార్యక్రమాల ద్వారా రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. దళిత తేజం - తెలుగుదేశం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చాలా బాగా జరుగు తోందన్నారు.

ఈ కార్యక్రమాలలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు అందరు పాల్గొని విజయవంతం గావించాలన్నారు. గ్రామ, వార్డు, మండల, పట్టణ నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశాలు ప్రతీ నెలా తప్పని సరి నిర్వహించాలన్నారు.

ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పార్టీ కార్యాలయం నుండి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, కరణం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళితతేజానికి తెలుగుదేశం పెద్దపీట

- **లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని విడదీశారు**
- **అయినా దళితతేజానికి సీఎం పెద్దపీట వేశారు**
- **కమిటీ సమావేశంలో వార్డు అధ్యక్షుడు గంకల**

విశాఖపట్నం : 16 వేల కోట్ల లోటు బడ్జెట్ నెత్తిన పెట్టి రాష్ట్రాన్ని విడదీశారు .మన దళితులకు సంక్షేమ పథకాలు కుంటుపడతాయి అని భయపడ్డాం , మన పిల్లలకు ఉద్యోగాలు రావని నిరాశపడ్డాం .కానీ చంద్రన్న తనకున్న అనుభవంతో ప్రతిష్టాకరమైన సంక్షేమ పథకాలను ఇంకాపెద్ద పీట వేశారని 37వ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు. గురువారం వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వార్డులో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమము ఘనంగా జరిగినందుకు వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు ప్రతీ ఒక్క కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు . అనంతరం వార్డు పరిధిలో గల సురేష్ రామ్ నగర్‌లో జరుగుతున్న దళితతేజం - తెలుగుదేశం కార్యక్రమానికి వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు ఆధ్వర్యంలో దళిత గ్రామాలైన ఇందిరానగర్ -3 ,4 ,5 , మహాత్మగాంధీ నగర్, జవహర్లాల్ నగర్, కప్పరాడ-1 , 2 పెద్దకూతురు-1, 2, జగజీవన్ నగర్ తదితర గ్రామములలో పర్యటించి కప్పరాడ - 2 లో ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అక్కడనుండి పాదయాత్ర గా వచ్చి సురేష్ రామ్ నగర్ చేరుకొని తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేసి దళిత తేజం - తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త రాజారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి అపల నారాయణ స్వామి, దళిత నాయకులు జయవర్మ , బేకేటి పాపయ్య, యాగంటి ఆదిలక్ష్మి, చెంగల శ్రీను, గుమ్మడి కుమారస్వామి, అంథోని, మోర్త గణేశ్వరరావు, గుర్రమ్మ , సిరసపిల్లి సత్యనారాయణరాజు , రొంగలి మహేశ్వరావు, నాగరాజు, బాబు రావు, బోకం స్వామి నాయుడు, గురు ఈశ్వరరావు, వడ్డే సత్యనారాయణ, శకుంతల, కడగాలి స్వామి తదితరులు పాల్గొన్నారు .

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ఘనంగా పోతురాజుబాబు పండగ

రోలుగుంట : మండలం కొండపాలెం గ్రామంలో గురువారం పోతురాజుబాబు పండుగను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. గ్రామంలో విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. నిర్వాహకుడు మాజీ సర్పంచ్ బంటు రమణ ఆధ్వర్యంలో పండుగ జరిగింది. ఉదయం నుంచి భక్తులు భారీ ఎత్తున పోతురాజుబాబులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

సాయంత్రం 7 గంటలకు డాన్సుబేబి డాన్స్ పలు ఇతర కార్యక్రమాలు జరిగాయి. లక్ష్మీనరసింహ సాంఘిక నాటకం ప్రదర్శన అలంరించింది.

మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడు

విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము

జగన్ పాత్రలో పాల్గొన్న వైసీపీ నేతలు

సబ్బవరం: మా నాయకుడు రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయం. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ అఖండ విజయంతో అధికారం చేపడుతుందని భరోసా ఇచ్చారు. జగన్‌తో నెల్లూరు పరిసర ప్రాంతాల్లో ప్రజా సంకల్పయాత్రలో పాల్గొన్నామని అన్నారు. అక్కడి ప్రజలు జగన్ మోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. టీడీపీ వారు ప్రత్యేక హోదా వద్దు వద్దు, ప్రత్యేక ప్యాకేజీ ముద్దు అనే వారని తీరా చూస్తే ప్యాకేజి లేదని, ఏం సాధించా రని ప్రశ్నించారు. మా నాయకుడు ప్రత్యేక హోదా కావాలంటే దానికి మద్దతు పలక కుండా ప్రత్యేక ప్యాకేజీ కావాలన్నారు. గత నాలుగు సంవత్సరాలు టీడీపీ ప్రభు త్వం శుష్కవాగ్ధానాలతో కాలం వెళుబుచ్చుతుంద న్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతిఅని, రైతు రుణమాఫీ ఇస్తామని, ఇందులో ఏ ఒక్కటి నెరవేర్చ లేకపోయిందన్నారు. మా నాయకుడు పాదయాత్ర చేస్తే బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ కమిటీలదే ఇష్టారాజ్యంగా ఉందన్నారు. కొంతమంది ఎన్టీఆర్ కమిటీ పేరు చెప్పు కొని లబ్ధి పొందుతున్నా రని ఆరోపించారు. వైసీపీ పార్టీ ప్రజలకు నవరత్న పథకాల గురించి వివ రిస్తుందని, దానికి అనుగుణంగానే అధికారం లోకి వచ్చిన తరువాత పరిపాలన సాగిస్తుం దన్నారు. ఈ పాదయాత్రలో అధీప్‌రాజ్, పైల శ్రీను, వనం అచ్చింనాయుడు, మోపాడ అప్పా రావు, సబ్బవరం మండల వైసీపీ నేతలు, పెందుర్తి, పరవాడ మండల వైసీపీ నేతలు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనకు తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుకల రమణమ్మ

నర్సీపట్నం : వేములపూడి పంచాయతీ శివారు గ్రామం శ్రీరాంపురం, ధర్మసాగరం పంచాయతీ శివారు గ్రామం దుగ్గాడను కలిసి పంచాయతీగా చేయాలని తీర్మానం చేసినట్లు నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. గురువారం పంచాయతీ విభజన విషయమై ధర్మసాగరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో 1800 జనాభా కలిగి ఉన్నారు. పంచాయతీ అవడానికి అవకాశం ఉందన్నారు. ఎప్పటి నుంచో ప్రజలు, పెద్దలు పంచాయతీని చేయాలని కోరుతున్నా రన్నారు. దీనిపై గ్రామ స్థులు, అఖిలపక్షం పంచాయతీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మా నించినట్లు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగరం సర్పంచ్ నల్లబెల్లి సత్యవతి, మెంబర్లు భీమిరెడ్డి లక్ష్మి, పెట్ల లక్ష్మి, బయపురెడ్డి నాగేశ్వరరావు, శెట్టి రమణ, మండల టీడీపీ యువత నల్లబెల్లి తాతాజీ, వైసిపి నాయకులు గొంప కన్నయ్య నాయుడు, మాజీ ఎంపిటిసి భీమిరెడ్డి అప్పల రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేకుంటే రేషన్, విద్యుత్ నిలుపుదల

కొయ్యూరు : మరుగుదొడ్లను నిర్మించుకోకపోతే రేషన్, విద్యుత్ నిలిపివేస్తామని ఎంపిడిఒ ఇమ్మానుయేల్ హెచ్చరించారు. ఆడాకుల, ఆర్.కొత్తూరు పంచాయతీల్లో ఆయన మరుగుదొడ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. అంగన్వాడీ కార్యకర్తలు, డీలర్లు, విఆర్‌పిలకు మరుగుదొడ్లు లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సిఫారసు చేస్తామని చెప్పారు. ఆయన వెంట ఉపాధి హామీ ఏపిఒ కొండబాబు ఉన్నారు.

ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇనిస్టూట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : విశాఖపట్నం ఎల్‌బి ప్రసాద్ ఐ ఇనిస్టూట్ వారు గురువారం ధర్మసాగరం గామంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిపి సుకల రమణమ్మ పర్య వేక్షించారు. ఎల్‌బిప్రసాద్ జిల్లా కోఆర్డినేటర్ బి.రజిత నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కంటి పరీక్ష అనంతరం ఆపరేషన్ అవసరమైన వారికి ఈ సంస్థ ద్వారా ఆపరేషన్లు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం సిబ్బంది అప్పలరాజు, సురేష్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్



విజయనగరం: జిల్లాలోని మెంటాడ మండలం పెదమేడపల్లిలో గల ఆదర్శ పాఠశా లను ఆర్ఎంఎస్ఎ స్పెషల్ ఆఫీసర్ ఇసి శ్రీనివాసురావు గురువారం పరిశీలన నిమిత్తం సందర్శించారు. ఆయన స్కూల్, హాస్టల్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలును కున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన బడ్జెట్ ఎంత వాటి ఖర్చులు, పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలన చేశారు. స్పోర్ట్స్‌లో విద్యార్థులు చూపుతున్న ఉత్సాహాన్ని, ఆసక్తిని బట్టి పి.టి.సార్ రాడిషన్ అభినందించారు. పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసులు, వై.శ్రీనివాసరావును అనురాధను ఇసి శ్రీనివాసరావు అభినందించి సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెదమేడపల్లి ఆదర్శ పాఠశాలకు హాస్టల్ వసతి ఒక్కటే కొదువుగా ఉందని, ఏప్రిల్ నెలలో హాస్టల్‌కు ఓపినింగ్ చేయడానికి అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.

అనంతరం హాస్టల్‌కు సంబంధించిన ప్రతీ గదిని పరిశీలన చేసి గడువులోపు సంబంధిత సమస్యలుపై అధికారులకు నివేదించి ఉద్యోగస్తులతో సహ ఎటువంటి కొరత లేకుండా ఏప్రిల్ నెలాఖరకు హాస్టల్ ప్రారంభం అవుతుందని తెలిపారు. కార్య క్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు, అనురాధ, ఎస్ఎస్ఎ సీనియర్ అసిస్టెంట్ రత్నం, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెర్లోపాలెంలో చంద్రన్న ముందడుగు

నాతవరం : చంద్రన్న ముందడుగు దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమం గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నేతల విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, గ్రామ సర్పంచ్ లోకవరపు వెంకటవిజయలక్ష్మి కుల్లయ్యనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు లాలం అబ్బారావు, నాతవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరి బాబు, ప్రధాన కార్యదర్శి గంగరాజు, మాజీ ఎంపీటీసీ మాకిరెడి నాని, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

అధిక వ్యవసాయ ఉత్పత్తిపై అవగాహన అవసరం

విజయనగరం : మహారాజ విజయరామ గజపతిరాజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంలో దత్తత గ్రామమైన బొడ్డవలస పంచాయతీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ కేంప్ నాలుగవరోజు సందర్భంగా ఆధునిక వ్యవసాయాభివృద్ధి విభాగం భూసార పరిరక్షణ - అధిక వ్యవసాయ ఉత్పత్తి మీద ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు గ్రామంలో గడప గడపనకు వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల వ్యవసాయ అధికారి సీనియర్ అగ్రి కల్చర్ సైంటిస్టు డా.హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసేవిధానం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వివరించారు. తదుపరి గ్రామ రైతులతో సభ నిర్వహించి భూసారాన్ని పెంపొందించే నత్రజని, పొటాష్ భాస్వరం, జింక్, బోరాన్‌ల గురించి వివరించారు. అయితే మండలంలోని నేలలో జింక్, భోరాన్‌ల శాతం తక్కువగా ఉందని వాటిని ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో రైతు లకు అందజేస్తుందని రైతులు సద్విని యోగ పర్చుకోవాలని వివరించారు. ఈ కార్య క్రమానికి ఎంవిజిఆర్ ప్రధాన ఆచార్యులు డా.కె.వి.ఎల్. రాజు, సంపూర్ణ సహాయ సహ¬కా రాలు అందించి కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోపాడ లక్ష్మి, సర్వారావు, పి.శ్రీనివాసరావు, సహాయ ఆచా ర్యులు ఇ.కళ్యాన్, గెద్ద స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా జీడిమామిడి

నాతవరం : జీడిమామిడి రైతులకు ఈ ఏడాది పరిస్థితులు కలిసొచ్చేలా కనిపిస్తున్నాయి. వాతావరణం అనుకూలంగా ఉండటంతో పూత ఆశాజనకంగా ఉంది. ఇప్పటికే చాలా చోట్ల పిందెగా మారింది. మంచు ప్రభావం తగ్గడంతో దిగుబడి ఆశాజనకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. మండలంలోని నాత వరం, మర్రిపాలెం, వెన్నపాలెం, శరభవరం, శృంగవరం, ములగ పూడి, గాంధీనగరం, మాధవనగరం, వెదురుపల్లి, చమ్మచింత గ్రామాల్లో జీడిమామిడి సాగు చేస్తున్నారు. గత ఏడాది కిలో రూ.120 ధర లభించింది. ఈ ఏడాది ధర మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశిస్తున్నారు.

అందరి సహకారంతో పట్టణాభివృద్ధి

యలమంచిలి రూరల్ : పట్టణంలో అందరి సహకారంతో అభివృద్ధి చేయడమే లక్ష్యమని టీడీపీ పట్టణశాఖ అధ్యక్షులు ఆడారి ఆనంద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో 5 నుంచి 11 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, స్థానిక నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, కాలువలు, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యపై చర్చించారు. వీటి పరిష్కారంలో రాజీ పడొద్దని సూచించారు. ఇప్పటికే వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించామని, మరింత అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు ఆడారి శ్రీధర్, కౌన్సిలర్లు పడాల సూరిబాబు, చంద్రరావు, నేతలు ఆడారి వెంకట్, వెంకటేష్, సురేష్ ఉన్నారు.

వచ్చే నెల 14 వరకు పశువులకు వ్యాధినిరోధక టీకాలు

విజయనగరం : పశువులలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఈనెల 15 నుండి వచ్చేనెల 14 వరకు ఉచితంగా వేయడం జరుగుతుందని, విజయనగరం జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీ ,హేబిటేషన్, మునిసిపాలిటీ పరిధిలో గల పశువులకు పశువైద్య సిబ్బంది గ్రామాలకు వచ్చి ఉచితముగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని విజయనగరం పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.వై.సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులు విధిగా, ఎటువంటి అపోహలు (జ్వరం వస్తుందని ,పాల దిగుబడి తగ్గిపోతుందని) కు తావివ్వకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గి రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం కలుగ జేస్తుందని తెలిపారు. వ్యాధి సోకిన పశువు యొక్క పాలు వాటి పెయ్యలు త్రాగిన ఎడల, పెయ్యలు మరణిస్తాయని తెలిపారు. పశువులను వ్యాధి బారిన పడకుండా కాపాడు కోవలసిందిగా తెలియజేశారు.

అశోక్ అవినీతి నాటెను.... చంద్రబాబు నీరుపోసెను

విమానాశ్రయ టెండర్లకు టెండరు

జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం టెండర్లు రద్దుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విమానయాన శాఖమంత్రి అశోక్‌గజపతిరాజులు అవినీతికి పాల్పడుతున్నారని జిల్లా వై.యస్సార్.కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ఆరోపించారు.

గురువారము స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు. 22 అంతర్జాతీయస్థాయి విమానాశ్రయాలు అద్భుతంగా నిర్వహిస్తున్న ఎయిర్‌పోర్టు ఆఫ్ అథార్టీని కాదని భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రైవేటు సంస్థకు అప్పగిస్తున్న చంద్రబాబునాయుడు, అశోక్‌గజపతిరాజులు ముడుపులు కోసమేనని ఆయన అభిప్రాయపడ్డారు. అశోక్‌గజపతిరాజు రాష్ట్ర, జిల్లా ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. ప్రైవేటు సంస్థలో నిర్మాణం జరిగితే ఎయిర్‌పోర్టులో ఉద్యోగవకాశాలొస్తాయని చెబుతున్న అశోక్ ఎంతమందికి ఉపాధి కల్పిస్తారు. ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో శ్వేత పత్రం ద్వారా తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టు ఆఫ్ ఇండియా అదార్టీకి సామర్థ్యం లేదని చెబుతున్న అశోక్ 22 అంతర్జాతీయ విమానాశ్రయాలు ఆసంస్థ నిర్వహిస్తున్న సామర్థ్యం అశాఖా మంత్రికే తెలియదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. భోగాపురం గ్రీన్ ఫీల్డు ఎయిర్‌పోర్టు వంటి సంస్థలు గుజరాత్‌లోని రాజ్‌కోటి, దుర్గాపూర్‌లలో 2017న ప్రధాని నరేంద్రమోడీ శంఖుస్థాపన చేసి రాజ్‌కోట్‌కి 14వందల కోట్లు కేటాయించినపుడు, అదే గ్రీన్‌పీల్డు ఎయిర్‌పోర్టు ప్రైవేటుకి కట్టబెట్టడం కేవలం ప్రజలను తప్ప దారి పట్టించడమేనని ఆయన అన్నారు. మీస్వంత శాఖకు చెందిన ఎయిర్‌పోర్టు అధార్టీకి భోగాపురం విమానాశ్రయం నిర్మాణా సామర్థ్యం లేదని మీరు ఎలా చెప్పగలుగుతున్నారని శ్రీనివాసరావు అశోక్‌ని ప్రశ్నించారు. దేశంలోని చెన్నయ్, బెంగుళూరు, జైపూర్ గౌహతి, కొచ్చిన్ లక్నో వంటి అంతర్జాతీయ విమానాశ్రయం నిర్వహిస్తున్న ఎయిర్‌పోర్టు అధార్టీని ఆశాఖ మంత్రే తక్కువ చేసి మాట్లాడడం తగదని శ్రీనివాసరావు సలహా ఇచ్చారు. మెట్రో పాలిటన్ నగరాలైన చెన్నయ్, బెంగుళూరు విమానాశ్రయాల ఎయిర్‌పోర్టు అధార్టీ నిర్వహణలో ఉన్న విషయం మంత్రికి ఆయన గుర్తు చేసారు.ఎయిర్‌పోర్టు అధార్టీ ఆఫ్ ఇండియాకి సామర్థ్యంలేదని చెబుతున్న అశోక్‌గజపతిరాజు ఆ సంస్థ దాఖలు చేసిన టెండరు బిడ్డర్ల సమాచారం ముందుగా ఆయనకు తెలియదా అని శ్రీనివాసరావు నిలదీశారు. మీ ప్రభుత్వపాలనకు ఇది చివరి సంవత్సరం కాబట్టి, మీ ముఖ్యమంత్రి, మీరు దోచుకొనే పనిలో ఉన్నారని ప్రజలకు అర్థమై పోతుందని ఆయన అన్నారు.

ఇకపోతే కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై రాష్ట్రమంతా నిరశనలు వ్యక్తమవుతుంటే బడ్జెట్ అధ్యయనం జరుగుతుందని కేంద్రమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజన యూనివర్సిటీకి చాలీచాలని 10కోట్లు కేటాయించడంకూడా ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు.విభజన చట్టంలోని హామీలుకూడా కేంద్రప్రభుత్వం నెరవేర్చక పోవడం రైల్వేజోను, ఉత్త రాంధ్ర జిల్లాల అభివృద్ధి, గిరిజనయూనివర్సిటీ సత్వరనిర్మాణంకూడా కేంద్రం పట్టించుకోక పోవడం అశోక్‌గజపతికి తెలియదా అని ఆయన నిలదీశారు.

కేంద్రబడ్జెట్‌పై ప్రజలు, ప్రతిపక్షాలు కేంద్రమంత్రిగా స్పందించాలని అశోక్‌ను కోరితే బడ్జెట్ అధ్యయనం జరుగుతుందని ఆయన చెప్పడం ఆయన బాధ్యతలనుంచి తప్పుకోవడమేనన్నారు. జిల్లాకు అశోక్ చేస్తున్న అన్యాయంపై ప్రజలు నిలదీసే రోజులు ఎంతోదూరం లేదని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా కావాలని వైసిపి ఒకేమాటపై నిలబడిందని , హోదా వలన కలిగే ప్రయోజనాలు జగన్‌మోహన్‌రెడ్డి యువభేరి సదస్సుల ద్వారా ప్రజలకు వివరించారని ఆయన అంటూ ముఖ్యమంత్రి మాత్రం పర్సంటేజీలకోసం, ప్యాకేజీ జపం చేస్తున్నారని శ్రీనివాసరావు ఎద్దేవా చేసారు. జిల్లాకు చుట్టం చూపులా వచ్చి సుభాషితాలు చెపుతున్న అశోక్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న సమస్యలపై స్పందించ వలసిన అవసరం అశోక్‌కు లేదా అని శ్రీనివాసరావు అగ్రహించారు.2019 ఎన్నికల్లో రాష్ట్రప్రభుత్వానికి, అశోక్‌గజపతిరాజుగారికి జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని ఆయన హెచ్చరించారు.సమావేశంలో డిసిసిబి ఉపాద్యక్షులు చనమల వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టరు కే.వి.సూర్య నారాయణరాజు, పార్టీ జిల్లానాయకుల పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములు నాయుడు, మాజీ మ్యున్సిపల్ చైర్మెన్ ఇంటి గోపాలరావు, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, కనకల రఘురామారావు, పతివాడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎస్.పి.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

వివిధ గ్రామాలలో పర్యటించిన

పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి

అనంతగిరి : గురువారం మండలంలోని మారుమూల పంచాయతీ రొంపల్లి పంచాయతీని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సందర్శించారు. పంచాయతీలోగల వివిధ గ్రామాల్లో పర్యటించి స్వచ్ఛభారత్ ఓడిఫ్. పెదరాభ, చినరాభ గ్రామాల్లో పాఠశాలలు, రహదారులు మంచి నీరు బోరు బావులు సందర్శించారు. ఓడిఫ్ ఇంకా తొందరగా చేసి పంచాయతీకు మంచి పేరు తేవాలని చెప్పారు. రొంపల్లి నుంచి చిలకలగెడ్డ గ్రామం వరకు రహదారి వేయించి నట్లయిన అనంతగిరి మండల కేంద్రంనకు రావడానికి చాలా దగ్గరగా ఉంటుందని స్థానికులు ప్రాజెక్టు అధికారివారికి తెలియ పరిచారు. రొంపల్లి నాన్ షెడ్యూల్డు గ్రామం అవడంవలన మేము ఇబ్బందులు పడుచున్నా మని కనుక షెడ్యూల్డు గ్రామంలో కలపాలని స్థానికులు కోరారు. వీఓతోపాటు అనంతగిరి మండల అభివృద్ధి అధికారి రమేష్ రామన్. రొంపల్లి పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ జాతీయ ఉపాది సిబ్బంది స్థానిక సర్పంచ్ పంది పైడితల్లి ఉపసర్పంచ్ అప్పన్నదొర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ చట్టంపై

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

యానాం : కేంద్ర పర్యావరణ అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ ద్వారా తెలియజేయబడిన తీరప్రాంత నియం త్రణ నోటిఫికేషన్ 2011 చట్టం, పర్యవరణ చట్టం అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రెవె న్యూశాఖ డిప్యూటీ కలెక్టర్ దవులూరి సుబ్ర మణ్యేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పుదుచ్చేరి తీరప్రాంత నిర్వహణ ప్రణాళిక ప్రకారం యానాం పరిధిలో గల తీరప్రాంత నిర్వహణకొరకు తయారుచేయబడిన ప్రణాళిక ను తుది ఆమోదం కొరకు మార్చి 12న ఉదయం 10 గంటలకు మున్సిపల్ కల్యాణమండపం విష్ణాలయ వీధిలో ప్రజాదర్భారు నిర్వహించ బడుతుందన్నారు.

నమూనా మ్యాప్‌ను రెవెన్యూ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో నోటీసు బోర్డులలో ప్రదర్శించబడిందన్నారు.

ప్రభుత్వ వెబ్‌సైట్ నందుకూడా ప్రదర్శించడ మైనదన్నారు. యానాం ప్రజలు ఇతర వర్గాల వారు మార్చి 12 లోపు ప్రజాదర్భారు నందు పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 అనుగుణంగా వారియొక్క సలహాలు, మరియు అభ్యంత రాలను తెలియజయవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు.

జేగన్ రిసెర్చ్ అసోషియట్స్

క్యాంపస్ డ్రైవ్‌కి పదిమంది ఎంపిక

భీమునిపట్నం : తగరపువలసలో వున్న అవంతి ఇంజినీరింగ్ నందు జరిగిన జె.ఆర్.ఎ జేగన్ రిసెర్చ్ అసోషియట్స్ సంస్థ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 215 మంది కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా అన్ లైన్ పరిక్ష నిర్వహించారు అందులో అర్హత సాధించిన వారికి టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండు రోజులు ఐదు విబాగాలలో జరిగిన ఎంపికలో పదిమంది ఎంపిక అయ్యారని కళాశాల ప్లేస్ మెంట్ అధికారి టి..శ్రీనివాసరావు తెలియజేశారు. వీరికి త్వరలో ప్లేస్ మెంట్ పత్రాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమమును ప్రిన్సిపాల్ టి.కృష్ణయ్య పర్యవేక్షించారు. ఎంపికైన విద్యార్థు లను కళాశాల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు అవంతి.శ్రీనివాసరావు జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణకుమార్‌లు అభినందించారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు ఎ .చంద్రశేఖర్, ఎస్.వి. రాఘవరావులు పాల్గొన్నారు.

దళితులను తెదేపా ప్రభుత్వం మోసం చేస్తుంది

గాజువాక: దళితులను అన్ని విధాలుగా తెదేపా ప్రభుత్వం మోసం చేస్తుందని రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టపూడి పరదేశి ఆందోళనను వ్యక్తం చేసారు. గురువారం పెదగంట్యాడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. తెదేపా ప్రభుత్వం ఏర్పడి 4సం. గడిచిన ఇప్పటివరకు దళితులకు న్యాయం చేయకపోవడం దారుణ మని, పైగా దాడులకు ఎగబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు.

దళితతేజం తెలుగు దేశం అని దళితులను దగా చేసేందుకు కొత్తడ్రామా మొదలెట్టిందని విమర్శించారు. గాజువాకలోని కొంత మంది తెలుగుదేశం నాయ కులు అవగాహనలేని మాటలు మాట్లాడు తున్నారని, దళితులకు అభివృద్ధి సంక్షేమం కోసం రూ. 23కోట్లు ఖర్చుపెట్టామని అబద్దాలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారాగాని, చదువుకున్న యువకులకు నిరుద్యోగ బృతిగాని, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా గాని దళితులకు న్యాయం చేయలేదని, పైగా ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఉన్నతవర్గాల అభివృద్ధికి ఖర్చుపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావులు దళితులకోసం అమలు చేసిన కార్య క్రమాలను పరిశీలించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా దళిత నాయకులు కటికల కల్పన, దరిక రవి, ములకలపల్లి వెంక టేష్, పెద్దాడ కనకరాజు, బలిరెడ్డి పెంటయ్య, పెట్టఅప్పారావు, ఈతలపాక మంగరాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఉత్సవాలపై సమీక్ష

యానాం : యానాంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ ఉత్సవాల నిర్వహణపై పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు వివిధ శాఖ అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం సాయంత్రం పరిపాలనాధికారి కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ నెల 16 నుండి మార్చి 12 వరకు జరగనున్న వేంకటేశ్వర స్వామి కల్యాణ ఉత్సవాల నిర్వహణ అంశాలపైన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిడి ఎంవిఎన్ ప్రసాద్, సిఐ గిడ్డి సత్య నారాయణ, దేవస్థాన కమిటీ చైర్మన్ కె. ఉమాశంకర్, వైస్ చైర్మన్, జి శంకరరావు, కోశాధికారి ఎ. వెంకటేశ్వరరావు, ప్రజాపనుల శాఖ ఎఎ అమీర్‌హుసేన్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు

తాళ్లరేవు : ప్రతిఒక్కరూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంపిపి బేకు మూడి అనంతలక్ష్మీ అన్నారు. మండల ప్రణాళిక సమైక్య కార్యాలయంలో విఆర్‌డిఎ ఏరియా సమన్వయకర్త టి. అశోక్‌భరత్, అసిస్టెంట్ ప్రాజెక్ట్‌మేనేజర్ వి. రాజారావు, కమ్యూనిటీ సమన్వయకర్త వై. వీరరాఘవులు, ఉత్తమసేవ అవార్డులు అందుకున్న సందర్భంగా వీరిని ఘనంగా సత్కరించారు. ఎంపిడివో సిహెచ్ చినబాబు, తాహశీల్దారు లోదా జోసఫ్, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాసులు, పూలమాలలు, దుశ్శా లవలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమైక్య మరియు ఉపాధ్యక్షురాలు వడ్డి మహేశ్వరి, కార్యదర్శి శ్రీపాదం పార్వతి, ప్రధానోపాధ్యాయుడు కాశి రవింద్ర, ఎలిమినేటర్లు కె. ఈశ్వర్ బాయి, కె. మంగామణి, కె. రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో లలితా సహస్ర హోమము

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి కొండదిగువన గల తొలిపాంచాల వద్ద కొలువై ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో గురువారం లలితా సహస్ర హోమం ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు పండితులు విఘ్నేశ్వరుని పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 11 గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. వేద పడితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు,గ్రామస్థులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలను ప్రదాన అర్చకులు నిర్వహించారు.

అంగన్వాడీ టీచర్స్, ఎ.ఎన్.ఎం లకు కెన్సర్‌పై అవగాహనా సదస్సు

భీమునిపట్నం : క్రిష్ణాకోలనిలో వున్న ఐ. సి.డి.ఎస్ భవన్‌లో హోమి బాబా కెన్సర్ హాస్పటల్ అండ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ అగనంపూడి మరియు దివిసే కంపిని ఆద్వర్యంలో జరిగింది. అంగన్వాడీ టీచర్స్, ఎ.ఎన్.ఎం లకు కెన్సర్ పై అవగహణ సదస్సు నిర్వహించారు.ఇందులో డాక్టర్ రఫునాద్ డాక్టర్ లీల పా ల్గొన్నారు. ఇ.సి.డి.ఎన్ పి.డి. సి.హెచ్.దేవి ,పి.ఓ వెంకటేశ్వరి ,దివిస్ ప్రతినిధి నాగరాజు ,భీమిలి ఎం.పి.పి .యరబాల.క్రిష్ణవేణి ,జడ్పీటీసీ సరగడ అప్పారావు పాల్గొన్నారు.

దుంపరైతుకు గిట్టుబాటుధర ఇవ్వండి

పెద్దాపురం : దుంపరైతుకు గిట్టుబాటు ధర పుట్టుకు రూ. 1500లు ఇవ్వాలని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. ఆంజనేయులు అన్నారు. పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో దుంపరైతుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దుంపరైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. డివిజన్‌లో 80 శాతం రైతుల దుంప సాగు చేస్తున్నారని ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

మెయిన్ రోడ్డు మద్యగా గొయ్యి

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం మునిసిపల్ కార్యాలయానికి ప్రక్కనగల మెయిన్ రోడ్డు రహదారిలో గల వాల్యుస్లాబ్ రాళ్ళు ప్రమాదకరంగా ఉండటంతో వాటిని మరమ్మత్తులు కొరకు తొలగించి సుమారు 25 రోజులు కావచ్చినది ఇంతవరకు మరమ్మత్తులు చేయలేదు ట్రాఫిక్ రద్దీ ప్రదేశం కావడం, రాత్రి సమయాలలో గొయ్య కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణం మరమ్మత్తులు పూర్తిచేసి, గొయ్యిని పూడ్చి మూసివేసి రహదారికి ఆటంకం లేకుండా చూడాలని కోరుతున్నారు.

ముగిసిన ఇందన పొదుపు మాసోత్సవాలు

రావులపాలెం : స్థానిక ఆర్టీసి డిపో గ్యారేజి నందు డిపో మేనేజరు అజిత కుమారి అధ్యక్షతన ఇందన పొదుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ ఏరియా సేల్స్ మేనేజరు జి.పి. శ్రీనాయుడు, డిప్యూటీ సిఎమ్ఇ ఎ. విజయ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఉత్తమ డ్రైవింగ్ పద్దతులు పాటిస్తూ ప్రయాణికులు చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపి, ప్రయాణికులు దిగవలసిన చోట దించి ఆర్టీసి పేరు ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. రేపటి ఆనందం కోసం ఈ రోజు ఇందనాన్ని ఆదాచేద్దాం అని అన్నారు. అనంతరం రావులపాలెం డిపోలో ఇందన పొదుపుకు చేసిన ఉత్తమ మెకానిక్‌గా జి. బాలరాజు, ఉత్తమ డ్రైవరుగా కె.ఎమ్. మోహన్, ఉత్తమ శ్రామిక్‌గా ఎస్.వి.వి.ఎమ్.రావు, హెచ్‌పిసిఎల్ ఏరియా సేల్స్ మేనేజరు జ్ఞాపికలు అందజేసారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఇందన పొదుపుకు కృషి చేసి సంస్థ ఆదాయం పెంపొందించుకోవాలన్నారు.

ఈ నెల 17 న అవంతిలో ధక్షిత 2018 సదస్సు

భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో పోలిపెస్ట్ ధక్షిత 2018 సదస్సు అవంతి విద్యాసంస్థలో ఈ నెల 17 అనగా శనివారం ప్రారంభం అవుతాదని, సదస్సు గోడ పోస్టల్ ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు అవంతి.శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సదస్సు విద్యార్థుల యొక్క సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెంపోదించడానికి మానసిక వికాసానికి ఉపయోగపడు తుందని ఈ సదస్సు కు ముఖ్యఅతిదులుగా రేర్ ఎడ్మిరల్, ఎల్.వి శరత్ బాబు చైర్మన్ డైరెక్టర్ హిందిస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ విశాఖపట్నం, ఆర్.జె.డి. జె.సత్యనారాయణ మూర్తి, ఈ కార్యక్రమం లో నిర్వహించే క్రీడలు, సంస్కృతిక మరియు సాంకేతిక నైపుణ్య పోటిలలో అన్ని కళాశాల విద్యార్థులు పాల్గోవాలని కోరారు.

రాష్ట్రపతిని కలిసిన మంత్రి మల్లాడి

యానాం : ఆంధ్రప్రదేశ్‌లో కాపులను బిసిలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తు ఆలాగే మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌ను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు బృందం గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిసి వర్గ ప్రజలు తీవ్రంగా వ్యతి రేకిస్తున్నారని సాంఘికంగా, ఆర్థికంగా, సామాజి కంగా వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లు వర్తించాలని ఉండగా దానికి విరుధంగా ఆర్థికంగా సాంఘికంగా ఎంతో మెరుగ్గా ఉన్నవారికి రిజర్వేషన్లు కల్పించడం ఎంతమాత్రం తగదన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దేశంలోని ఇతర రాష్ట్రాలలో మత్స్యకారులు ఎస్టీ జాబితాలో ఉన్న వివరాలను ఆ వినతిపత్రంలో సమర్పించడం జరిగింది. వీరిని కలిసిన వారిలో పుదుచ్చేరి మత్స్యకార సంక్షేమసంఘం నాయకులు ఇలన్‌గోవన్, కర్రిచిట్టిబాబు, పలువురు మత్స్యకార, బిసి నాయకులు తదితరులు ఉన్నారు.

15, 23 వార్డులలో టి.డి.పి. నాయకులు

భీమునిపట్నం : భీమిలి డివిజన్ టి.డి.పి.అధ్యక్ష కార్యదర్శులు గంటా.నూకరాజు, గాడు. సన్యాసి నాయుడు లు దళిత తేజం కార్యక్రమంలో భాగంగా స్థానిక 23 వార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరిప్పించారు. దళిత వాడలు 15, 23, వార్డులలో టి.డి.పి.నాయకులు పర్యటిం చి సమస్యలను అడిగి తెలుకున్నారు.మంత్రి ద్వారా సమస్యలకు శాస్వత పరిష్కారం చేస్తామని భీమిలి టి.డి.పి జోన్ అధ్యక్షులు గంటా నూక రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయుకులు బాగం.గోపాలరావు టి.డి.పి. నాయుకులు డొకర.సన్యాసప్పుడు, పి.యోగి, మారోజు సంజీవ్, దాసరి.వెంకటేష్, జి.పోలిరాజు, గిడితూరి.శ్రీనివాసరావు, జె.మురళి, జి.రాజు, అప్పికొండ నూకరాజు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లకు మరియు బ్రాడ్‌బ్రాండ్ ప్రొవైడర్లకు ఆహ్వానం

- రాష్టఉపాధ్యక్షులు మోటూరు

పరవాడ: నవ్యాంధ్రప్రదేశ్ రాజదాని విజయ వాడలో తొలిసారిగా ఫిబ్రవరి 17,18,19 తేదీలలో " శాటిలైట్ కేబుల్ నెట్ ఎక్స్‌పో" "సైనీ గ్రూపు" ఆధ్వర్యంలో కేబుల్ ఇండష్ట్రీ ఎగ్జిబిషన్ జరుగుతుందనీ, 18 వ తేదీన ఉ. 11 గం.ల నుండి ఏపీ ఫైబర్ నెట్ (ఎపియస్ ఎఫ్ యల్) మరియు ఇతర నిపుణులచే టెక్నికల్ వర్క్ షాప్ నిర్వహించబడుతుందని అంధ్రప్రదేశ్ రాష్ట్ర మల్టీ సర్వీసస్ కేబుల్ అపరేటర్లు సంక్షేమ సంఘం ఉపాద్యక్షులు మోటూరు సన్యాశి నాయుడు అన్నారు. గురువారము విజయభాను ప్రతినిదితో అయన మాట్లడుతూ కేబుల్ అపరేటర్లకు మరియు బ్రాడ్ బ్రాండ్ ప్రోవైడర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని, వివరాలకు ఫోన్: 9491151594 సంపద్రించాలిని అయన కోరారు.

బి.ఆర్.అంబేద్కర్ భవనలో

ఈ నెల 18వ తేదీన బిసి సంఘాల సదస్సు

విశాఖపట్నం : ఈ నెల 18వ తేదీన 32 కులాలతో ఆత్మీయ / అవగాహన సదస్సుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన ఆవరణలో నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సమాఖ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దువ్వారపు రామారావు అన్నారు. విజెఎఫ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై సరైన అవగాహన లేక బిసి, ఎంబిసి కులాలు సద్వినియోగం పరుచుకోలేక పోతున్నారన్నారు. వీటిపై సదస్సులో పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. 18వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహంనుండి బిసిలంతా కలిసి ర్యాలీగా సదస్సుకు చేరుకుంటారన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిలుగా స్థానిక మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులను ఆహ్వానించడమైన దని అన్నారు. ఈ విలేకరుల సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మిడి రామ్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కట్టా మల్లేశ్వరరావు, సీనియర్ బిసి నాయకులు పొన్నాడ మోహన్‌రావు, అలుబోజు జగన్నాథం, చిత్తాడ అప్పారావు, రవిశంకర్, ఎ మధు, బి. రాజారావు, జె.ఎం. నాయుడు, ఎస్ చిన్న అప్పారావు, సౌజన్య, జగన్నధరావు, ఉమాదేవి, నరవ పైడిరాజు, దేవి గుప్త, రమేష్, గోడి నరసింహాచారి పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి

రావులపాలెం : విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు పాఠ్యాంశాల్లో తమ ప్రతిభను చాటి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సిద్ధార్థ స్కూలు డైరెక్టర్ ముల్లారావు అన్నారు. ఇటీవల గుంటూరు జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ విభాగాల్లో ఉషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉషూ ఛాంపియన్ షిప్ - 2018 కరాటే పోటీల్లో తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో నిరూపించుకుని ప్రశంసా పత్రాలు పొందారన్నారు.

సబ్ జూనియర్ షాన్‌షో 24 కేజీల విభాగంలో కె. భరత్, 36 కేజీల విభాగంలో పిజి అవినాష్ రెడ్డి రజిత పతకాన్ని సాధించగా, 40 కేజీల విభాగంలో కె. సౌమ్య మొదటి స్థానంలో నిల్చి బంగారు పతకాన్ని, 52 కేజీల విభాగంలో డి. మౌనిక రెండవ స్థానంలో నిల్చి రజిత పతకాన్ని సాధిం చారన్నారు.

జూనియర్ షాన్‌షో 45 కేజీల విభాగంలో ఎమ్. సాయితేజ మొదటి స్థానంలో బంగారు పతకాన్ని సాధించగా, ఎమ్. రామ కృష్ణారెడ్డి మూడవస్థానంలో కాంస్య పతకాన్ని పొందారన్నారు. వీరిని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టరుతోపాటు ఏఓ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, వర్షా మేడమ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్ఈసీఎస్ సమస్యలపై సమావేశం

చైర్మన్ మలసాల రమణారావు

అనకాపల్లి : కశింకోట ఆర్ఈసిఎస్ పరిధిలో ఉన్న గ్రామాలలో సమస్యలపై సమావేశం ఆర్ఈసీఎస్ ప్రదాన కార్యాలయంలో నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అదికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ఆర్ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. మార్టూరు గ్రామంలో ఆరు స్టోన్ క్రషర్లు ఉన్నాయని, వాటికి కరెంట్ నష్టై పూర్తిగా అందడం లేదని చైర్మన్‌కి తెలిపారు. చైర్మన్ రమణారావు మాట్లాడుతూ ఆర్ఈసీఎస్ పరిధిలో తాను ఉన్నంత కాలం అధికారులు గాని, లైన్సుమేన్లు గాని, సంస్థకు చెడ్డపేరు తేవాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేదిలేదని, ఏదైనా సమస్యలుంటే తనకు నేరుగా తెలియపరిస్తే ఈ సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సబ్సిడీ కరెంటు కూడా ఇస్తున్నామని, దానిని వినియోగించుకోవాలని కోరారు. ఆర్ఈసిఎస్ మరింత అభివృద్ధి చెందడానికి అందరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో లైన్‌మేన్స్ హెల్పర్స్ వినియోగదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ ఎండీ శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీర్ జె. ప్రసాద్, సిదిరెడ్డి శ్రీనివాసరావు, గంగుపాం నాగేశ్వరారవు, వేగి గోపికృష్ణ, అక్కిరెడ్డి రాము, చవితిన శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, అనకాపల్లి పార్టీ అధ్యక్షుడు పచ్చికూర రాము తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ళు అరెస్టు

అచ్యుతాపురం: మండలంలోని దొప్పెర్ల పంచాయితీ పిల్లోడిపాలెం గ్రామం శివారు జీడి తోటల్లో పేకాట ఆడుతున్న వారిపై ఎస్ఐ డి.దీనబందు తన సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ దాడుల్లో రూ. 67,676ల నగదు, 5 బైక్‌లను స్వాదీనం చేసుకొగా 9 మందిని అరెస్ట్ చేసినట్లు దీనబందు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. వీరంతా గాజువాకకు చెందిన వారని ఎస్ఐ అన్నారు.

వినోదాల వారంలో కళాకారుల ప్రదర్శనలు

విశాఖపట్నం : కళాకారులను ప్రోత్సహిస్తూ కళాభిమానులకు వినోదాన్ని అందిస్తూ విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేస్తున్న వుడా వినోదాల వారం శుక్రవారంలో భాగంగా ఈ శుక్ర వారం విశాఖకు చెందిన స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స అద్వర్యం లో సాంస్కృతిక ప్రదర్శనలు జరగనున్నాయని వుడా ఉపాధ్యక్షుడు పి.బసంత్ కుమార్ తెలియజేసారు .

సా: 6:00 గం నుంచి గురజాడ కళాక్షేత్రం, సిరిపురం నందు కోల్కతాకు చెందిన తపస్ మండల్ , కౌశిక్ హల్దర్ చే జాగ్లింగ్ షో, ప్రజా గాయకుడు మజ్జి శ్రీనివాస్ (దేవి శ్రీ) చే సామాజిక ప్రబోధ గీతాలతో కూడిన గజల్ ప్రదర్శన, అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొన్న విశాఖ కళాకారులు నేహా అక్షయ, శ్యాం సౌమ్యశ్రీ ల చే కేరళ సాంప్రదాయ నృత్యం మొహినియాట్టం, మణిపురి సాంప్రదాయ జానపద నృత్యం, ఆర్.హెచ్ టీనా, జి.డింపుల్ చే ఆంధ్ర జానపద నృత్యాలు, జి లిఖిత చే శాస్త్రీయ నృత్యాలు, తనిష్క, నైనితల చే ఆంధ్ర ఒడిశా జానపద నృత్యాలు, పల్లా శివకుమార్ బృందం చే ఫ్యూషన్ నృత్యాలు వంటి వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి, వీక్షకులు ఉచితంగా తిలకించవొచ్చని ఈ అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

పిఠాపురం : తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలంలోని విరవాడ గ్రామ శివారున ఎల్.ఎన్.పురం పంచాయితీ సర్పంచ్ కొర్లడ్ల పద్మరాజు ఇటుక బట్టీలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం చినఊరు గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం కూలీ పనిచేసేందుకు గత నాలుగు నెలల క్రితం కూలీ పనిచేస్తూ జీవనోపాధి సాగించుకుంటు ఉండగా ఇదే క్రమంలో బట్టీ యజమాని అల్లుడు, కొంత మంది వ్యక్తులు తన భర్తలేని సమయంలో తనపై అత్యాచారం చేయబోయారని పిఠాపురం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు తమని గదిలో బందించి చితకబదారని ఐద్వానాయకులకు తెలిపింది.

ఘనంగ మరిడిమాంబ అమ్మవారి జాతర

అనకాపల్లి : పట్టణంలో విజయరామరాజుపేటలో వెలసిన మరిడిమాంబ అమ్మవారి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూజనిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, డాక్టర్ సత్యవతి, విష్ణుమూర్తి, పలక ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పలక రవి, పట్టణంలో ప్రముఖులు అధికారులు, అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ వారు స్వాగతం పలికి పూజలు నిర్వహించి, ప్రసాదం అందజేసారు.

అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు

అనకాపల్లి : మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా టీడీపీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి దంపతులు పూజలు నిర్వహించారు. వీరికి ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసారు.

ఎర్రవరంలో దళితతేజం-తెలుగుదేశం

అచ్యుతాపురం: దళిత వాడల్లోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి సిఎమ్ చంద్ర బాబు నాయుడు దళితతేజం, తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారని యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేస్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని ఎర్రవరం పంచాయితీలోని దళితవాడలో ఆయన పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం దళితులకు అండగా ఉంటుందన్నారు. ఎస్సి, ఎస్టిలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి రాజాన రమేష్‌కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, ఎఎమ్‌సి చైర్మెన్ దూలి రంగ నాయకులు, మండల టిడిపి నాయకులు జనపరెడ్డి నరసింగరావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు గూడేల కనకారావు, పిహెచ్‌సి అభివృద్ది కమిటీ చైర్మెన్ దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు అలాగే గుడివాడ సుదాలతా కయకుమార్, ద్వారపురెడ్డి బాబ్జి, లాలం నాగేశ్వర్రావు, సమ్మంగి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా

సింథియా: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈస్టర్న్ నేవల్ కమాండ్ లో ఉన్న అనుబంధ యూనియన్స్ (ఐఎన్‌సిఆర్, ఇఎన్‌సిఆర్, ఐఎన్‌సియంఎస్) ఆద్వర్యంలో కార్మికులు గురువారం నేవల్ డాక్యార్డు విజయనగర్ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రక్షణ రంగంలోఉన్న 3 ఫెడరేషన్స్ (ఐఎన్‌డిడబ్యూఎఫ్, ఎఐడిఇఎఫ్, బి.పి.యం.ఎస్) ఆద్వర్యంలో న్యూ ఢీల్లీలో నిర్వహిస్తున్న మహాదర్నాకు సంఘీభావంగా ఈ దర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఎఫ్‌డిఐలను రద్దు చేయాలని, నూతన పెన్సన్ స్కేల్ చట్టాన్ని రద్దుచేయాలని, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రవేటికరించరాదని తదితర డిమాండ్లకోసం మహాదర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌సిఆర్ యూనియన్ నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, మాసా ప్రకాశరావు, ఇఎన్‌సిఆర్ యూనియన్ నాయకులు జి.ఎస్.జె. అచ్యుతరావు, సబ్బం కిరణ్, ఐఎన్‌సియంఎస్ యూనియన్ నాయకులు డిఆర్ఎస్ సత్యన్నారాయణ, పి.విద్యాసాగర్, ఐఎన్‌సిఆర్ నాయకులు ఎన్.వి.రమణ, ఐ.వి.శంకర్, గుమ్మడి ఆదినారాయణరెడ్డి ఆర్ఎస్ నాయుడు, పి.రవి, నారాయణ, అప్పలరాజు, బోగేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన జేసి-2

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి బాలికల వసతి గృహాన్ని జేసి-2 ఎ.సిరి సందర్శించారు. ముందుగా ఆమె బాలికల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజన మెనూను పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. అనంతరం జెడ్‌పిహెచ్ స్కూల్‌ను సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో సమస్యలు తెలుసుకునేందుకు వచ్చి నట్లు తెలిపారు. ఆమెతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఇడి సిహెచ్.మహాలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ విశాఖ సాధ్యం

- జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్

- బీవీకే కళాశాలలో స్వచ్ సర్వేక్షన్ పౌరుల అభిప్రాయ అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం: విశాఖ నగరాన్ని స్వచ్ఛ విశాఖగా, సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకెళ్లాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్ పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని బీవీకే కళాశాలలో గురువారం స్వచ్ సర్వేక్షన్-2018లో భాగంగా పౌరుల అభిప్రాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోజుకి వెయ్యి టన్నుల చెత్తను డంపింగ్ యార్డులో వేస్తున్నారని, ఇళ్లలో నుంచి వచ్చే చెత్త దాదాపు 450 టన్నులు ఉంటుందన్నారు. విజ్ఞాన వంతులు రోడ్లపై చెత్తలు వేస్తుంటే చదువుకోలేనివారు రాత్రుళ్లు చెత్త తీస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తడి, పొడి చెత్తను వేరుగా వేయాలని, దీనిపై విద్యార్థులు తెలుసుకుని శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సర్వేలో ప్రజాభిప్రాయ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన దృష్ట్యా ఇప్పటికే దాదాపు 99 వేల మంది ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. నగర జనాభాకు అనుగుణంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు ఒక కుటుంబంగా ఏర్పడి కృషి చేయాలన్నారు.

ఫొఫెసర్ బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ పారిశుధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని, రోడ్లపై చెత్త ఉండటం వల్ల మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఉందని తెలిపారు. చైతన్య స్రవంతి సంస్థ అధ్యక్షురాలు షీరిన్ రెహ్మాన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీవీకే కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షీరిన్ రెహ్మాన్ మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛ నగరంగా మారుతుందన్నారు. స్వచ్ఛ విశాఖకు అంతా నడుంబిగించాలన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన విశాఖను ఆవిష్కరించి నిజం చేసి చూపించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అంబాసిడర్స్ వి.వి.రమణమూర్తి, పి.ఎల్.కె.మూర్తి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు తెల్లదోమ వ్యాప్తిపై అవగాహన కల్గి ఉండాలి

కొత్తపేట ఉద్యానశాఖ అధికారిణి భబిత

రావులపాలెం : మండల పరిధి తోకలంకలో కొబ్బరి మొక్కలకు రూగోస్ తెల్లదోమ సోకినట్లు గుర్తించామని కొత్తపేట ఉద్యానశాఖ అధికారిణి భబిత తెలిపారు. కేరశంకర హైబ్రీడ్ రకానికి చెందిన ఈ కొబ్బరి మొక్కలు కేరళనుండి రప్పించి గత సంవత్సరం నవంబరు నెలలో 10.35 ఎకరాలకు గాను 13 మంది రైతులకు అందించినట్లు ఆమె తెలిపారు. తోకలంక రైతులు జనవరిలో కడియం నర్సరీ నుండి కొన్ని మొక్కలు తెచ్చుకోవడంతో వాటి ద్వారా కొబ్బరి మొక్కలకు ఈ తెగులు సోకినట్లు తెలిపారు. హైబ్రీడ్ మొక్కలకు ఈ వ్యాధి వెంటనే సోకుతుందని, ఇప్పటికే కడియం నర్సరీల్లో తెల్లదోమ ఎక్కువగావుందన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, మైక్ ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మూడునెలల వరకూ కడియం నర్సరీలో మొక్కలను ఎవ్వరూ తెచ్చుకోరాదని సూచించారు. హైబ్రీడ్ రకాలకు తెల్లదోమ వ్యాధి సోకినట్లు గుర్తిస్తే రావులపాలెం ఉద్యాన శాఖ సిబ్బందికి తెలియపర్చవలెనని తెలిపారు. తెల్లదోమ వ్యాధి సోకిన మొక్కలను వెంటనే కాల్చివేయాలని అనంతరం పాలంలో మిగతా మొక్కలకు వేపనూనెను 16 లీటర్ల ట్యాంకుకు 100 మి.లీ చొప్పున కలిపి మొక్క పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలన్నారు.

అదిరే 'ముగింపు' కోసం

• నేడే ఆరో వన్డే • గెలుపుకోసం భారత్ • పరువుకోసం దక్షిణాఫ్రికా

టీమిండియా వరుసగా డర్బన్, సెంచూరియన్, కేప్‌టౌన్ వన్డేల్లో విజయం సాధించి ముందుగానే సిరీస్‌పై పట్టుసాధించింది. అయితే జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైంది. వర్షం కారణంగా డక్ లూయిస్ పద్ధతి ప్రకారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది. దాంతో పోర్ట్ ఎలిజబెత్‌లో వన్డేపై ఆసక్తి నెలకొంది. కాగా, టీమిండియా 73 పరుగుల తేడాతో గెలుపొంది సిరీస్‌ను 4-1తో కైవశం చేసుకుంది.

అశ్విన్, జడేజా.. మీరు ఇక మర్చిపోండి..!

భారత జట్టు సీనియర్ స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలు.. తాము 2019 ప్రపంచకప్ ఆడాలనే ఆశను వదిలేయాని భారత మాజీ క్రికెటర్ అతుల్ వాసన్ సూచించాడు. ప్రస్తుతం వన్డే, టీ20 జట్టులో మణికట్టు స్పిన్నర్లు చాహల్, కుల్దీప్‌లు మెరుగ్గా రాణిస్తున్నారని.. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరైనా గాయపడితే తప్ప సీనియర్ స్పిన్నర్లకి మెగా టోర్నీలో ఆడే అవకాశం దక్కకపోవచ్చని ఆయన వివరించాడు. టీమిండియా వన్డే, టీ20 జట్టులో మళ్లీ అశ్విన్, జడేజాలకి చోటు దక్కుతుందని చాలా మంది గౌరవంగా చెప్తున్నారు. కానీ.. ఆ సూచనలేవీ నాకు కనిపించడం లేదు. ఒకవేళ చాహల్ లేదా కుల్దీప్ గాయపడితే వారికి అవకాశం దక్కొచ్చు. ప్రస్తుతానికైతే.. టీమిండియా మేనేజ్‌మెంట్ 2019 ప్రపంచకప్‌లోపు చాహల్, కుల్దీప్‌లతో కనీసం 50-60 మ్యాచ్‌లు ఆడించేలా ప్లాన్ చేస్తోంది. ఈ మణికట్టు స్పిన్నర్లు కూడా.. ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కి ఏ మాత్రం జంకకుండా ఊరిస్తూ వ్లైటెడ్ డెలివరీలు వేస్తూనే వికెట్లు పడగొడుతున్నారు వాసన్ వివరించాడు.

సెంచూరియన్: గతంలో ఆరు సార్లు దక్షిణాఫ్రికాలో పర్యటించినా ఒక్క వన్డే సిరీస్‌లో కూడా విజేతగా నిలవలేకపోయిన టీమిండియా.. ఈసారి విరాట్ కోహ్లి నేతృత్వంలో సగర్వంగా ఒడిసిపట్టుకుంది. అది కూడా 4-1 తేడాతో సిరీస్ గెలిచి సఫారీలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. దాంతో దక్షిణాఫ్రికాపై వారి దేశంలో ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధికంగా మ్యాచ్‌లు గెలవడంతో పాటు ఆ జట్టు నుంచి నంబర్ వన్ ర్యాంకును సొంతం చేసుకుంది. ఇప్పుడు మరో విజయంపై కన్నేసిన టీమిండియా వన్డే సిరీస్‌కు అదిరిపోయే ముగింపు ఇవ్వాలని భావిస్తోంది.

అదే సమయంలో మూడు టీ-20ల సిరీస్‌కు ఘనంగా సన్నద్ధం కావాలని యోచిస్తోంది. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య చివరిదైన ఆరో వన్డే శుక్రవారం జరుగనుంది. సెంచూరియన్ వేదికగా సాయంత్రం గం. 4.30ని.లకు (భారత కాలమాన ప్రకారం) మ్యాచ్ ఆరంభం కానుంది.

నేర, ట్రాఫిక్ నియంత్రణ కొరకు
స్మార్ట్ టవర్స్ ఏర్పాటు

విశాఖ క్రైం నగరంలో పోలీసింగ్ విధి విధానాలకు సాంకేతికతను జోడించి నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, స్మార్ట్ ఫిర్యాదుల పరిష్కారానికి నగరం మొత్తం మీద 50కి పైగా స్మార్ట్ టవర్స్ , 50 స్మార్ట్ డిస్‌ప్లేలు, 1600 సీసీ కెమెరాలు వివిధ కూడళ్లలో ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు అలెర్ట్ చేసే విధంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం దీనిలో ఉందని, అలాగే సిసి కెమెరాల ద్వారా ఎటువంటి నేరాలు జరగకుండా, జరిగిన వెంటనే గుర్తించే విధంగా హై డిఫెన్స్ కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జీబ్రా లైన్స్ సిగ్నల్ జంపింగ్ వంటి విషయాలపై

కూడా ఫొటోస్ తీసి నేరుగా ఎస్సెమ్మెస్ ద్వారా ఈ-చలానా విధానం కూడా ఈ స్మార్ట్ టవర్ వల్ల ఉపయోగమని అన్నారు. వైపై సదుపాయం కూడా ఈ టవర్ స్థానిక ప్రజలు పొంద వచ్చని అన్నారు ఈ ప్రాజెక్టులు జివిఎంసి, పోలీసులు, సంయుక్తంగా నిర్వహిస్తారని, ఇది త్వరలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేస్తారని ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ తెలియజేశారు.

సీఎం చిత్తశుద్ధిపై
సందేహం వస్తోంది

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం

కాకినాడ : ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గురువారం లేఖ రాశారు. లేఖ సారాంశం.. పత్రికలలో వస్తున్న కథనాలతో కాపు రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు నాయుడి చిత్తశుద్ధిపై సందేహం వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. కాపు రిజర్వేషన్లను గవర్నర్ సంతకంతో రాష్ట్ర పరిధిలో అమలు చేయవచ్చని న్యాయకోవిదులు చెబుతున్నారని, అయితే తమరు రాష్ట్ర పరిధిలో అమలు చేయకుండా రాష్ట్రపతి అనుమతికి పంపించడంతో మీ(చంద్రబాబు) చిత్తశుద్ధిని, నిబద్ధతను అనుమానించే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలను నివృత్తి చేయాల్సిన పూర్తి బాధ్యత చంద్రబాబుదేనన్నారు.

కాపు జాతిని మోసపుచ్చి మరింత నష్టపెట్టే చర్యలు చేపట్టవద్దని సీఎంను కోరారు. తమరు ప్రకటించిన రిజర్వేషన్లు తక్షణం అమలు చేయకుండా మమ్మల్ని మోసపుచ్చాలని చూస్తే తాము కూడా అదే విధంగా మోసం చేయడానికి వెనకాడమని హెచ్చరించారు.

ఒడ్డుకు కొట్టుకొచ్చిన డాల్ఫిన్లు

లాపెజ్: మెక్సికో ఉత్తర ప్రాంతంలోని ఓ బీచ్‌లో పెద్ద సంఖ్యలో డాల్ఫిన్లు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. వాటిపై మరో రకం డాల్ఫిన్స్ దాడి చేయడంతో ఇవి తీరానికి కొట్టుకొచ్చాయని అక్కడి అధికారులు తెలిపారు. మొత్తం 54 డాల్ఫిన్లు ఒడ్డుకు రాగా అందులో 21 డాల్ఫిన్లు చనిపోయాయని వెల్లడించారు. బాజా కాలిఫోర్నియా పెనిన్సులాలోని బహియా డీ లా పెజ్ తీరంలోకి కొట్టుకొచ్చిన ఆ మూగజీవులను కాపాడేందుకు జంతు ప్రేమికులు, అధికారులు తీవ్రంగా కష్టపడ్డారు. వాటిని తిరిగి నీటిలో చేర్చేందుకు ఎంతగానో శ్రమించారు. మొత్తానికి వాటిలో 33 డాల్ఫిన్లను కాపాడి తిరిగి సురక్షితంగా సముద్రంలోకి పంపిచగలిగామని మెక్సికన్ పర్యావరణ సంరక్షణ విభాగం వెల్లడించింది. తీరానికి వచ్చిన ఆ డాల్ఫిన్ల శరీరంపై తీవ్రంగా గాయాలున్నాయని, బాటిల్‌నోస్ డాల్ఫిన్లు ఈ డాల్ఫిన్లపై దాడి చేసి గాయపరిచినట్లు తెలుస్తోందని అధికారులు తెలిపారు. ఒక్కోసారి డాల్ఫిన్లు ఇతర డాల్ఫిన్లపై దాడి చేసి చంపేయగలవని చెప్పారు.

చివర్లో తడబడినా.. లాభాల్లోనే..

ముంబయి: దేశీయ మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో ఈ ఉదయం సూచీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 150 పాయింట్ల లాభంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్.. ఒక దశలో 350 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అయ్యింది. అయితే ఆ తర్వాత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ఆరంభ లాభాలను కొంతవరకు కోల్పోవాల్సి వచ్చింది. అయితే ఒడుదొడుకులను ఎదుర్కొన్నప్పటికీ సూచీలు లాభాలను నిలబెట్టుకున్నాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 141 పాయింట్లు లాభపడి 34,297 వద్ద, నిఫ్టీ 45 పాయింట్ల లాభంతో 10,545 వద్ద స్థిరపడ్డాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.93గా కొనసాగుతోంది.

ఉపాధి పనుల్లో చీపురుపల్లి టాప్

అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం: జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా రూపొందించడంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి రెండోవిడత చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని, నిర్మాణం పూర్తిచేసిన మరుగుదొడ్లను గుర్తించి తక్షణమే వాటికి బిల్లులు చెల్లించాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ఫిబ్రవరి 15 నాటికి జిల్లా బహిరంగ మలవిసర్జర రహితంగా రూపొందాల్సి వుందని, అయితే ప్రస్తుతం 88శాతం మేరకు లక్ష్యాన్ని సాధించగలిగామని, బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల నెలాఖరు నాటికి లక్ష్యం సాధించే దిశగా అధికారులంతా కృషిచేయాలన్నారు. జిల్లాలో రెండోవిడత చెల్లింపులు జరగాల్సిన మరుగుదొడ్లు 1,44,395 వున్నాయని, వీటిని పూర్తిచేస్తే జిల్లా ఓ.డి.ఎఫ్. జిల్లాగా రూపొందుతుందన్నారు. రోజుకు 15వేల మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించినట్లయితే నెలాఖరుకు లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధిహామీ పనులు నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ గురువారం మండల ప్రత్యేకాధి కారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. వచ్చే పదిహేను రోజుల్లో అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా రూపొందించడంలో సహకరించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో తక్షణం పనులు ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

పవన్ జేఏసీతో తెలుగుదేశానికి ఇబ్బందిలేదు

అతని పోరాటంలో అర్థం ఉంది - సీఎం చంద్రబాబు

అమరావతి: పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన జేఏసీతో తెలుగుదేశానికి ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో నేతలకు స్పష్టం చేశారు. పవన్ పోరాటంలో అర్థం ఉందన్న చంద్రబాబు..., రాష్ట్రానికి మేలు జరగాలనే కాంక్షతో తనకు తోచిన విధానంలో పవన్ వెళ్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం ఉద్దేశం కూడా రాష్ట్రానికి మేలు జరగాలనేనని... శ్వేత పత్రాలు అడిగితే సున్నిత పద్ధతిలో సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు ఏది అడిగినా ఇచ్చేందుకు మనకు అభ్యంతరం లేదన్న చంద్రబాబు...., కేంద్రం ఏం చేసిందనే దానిపై శ్వేతపత్రం భాజపానే ఇవ్వాలన్నారు. ఇటీవల భాజపా నేతలు కాగితం మీద పెట్టిన 27పేజీల లెక్కలు చెప్పారే తప్ప.... ఎంత మంజూరు చేశారో చెప్పలేదని అన్నారు.

ఈ తేడా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ఈ నెలాఖరులోగా మరుగుదొడ్లు పూర్తి చేసిన వారికే చెల్లింపులు

అనకాపల్లి మండలం మొత్తం ఈ నెల 22నాటికి ఓడిఎఫ్‌గా మారాలి : జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: మరుగుదొడ్ల నిర్మాణాలకు ఈ నెల 15వతేదీ ఆఖరు అయినప్పటికి ఈనెల 28వ తేదీ వరకు పొడిగించామని, 28లోగా నిర్మించని వారికి బిల్లుల చెల్లింపులు నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టర్ అనకాపల్లి మండలం రేబాక, నక్కపల్లి మండలం చిన్న తినార్ల గ్రామాలలో పర్యటించి నిర్మాణంలో వున్న మరుగుదొడ్లను తనిఖీ చేశారు. అనంతరం అధికారులను, ప్రజలు ఉద్దేశించి గ్రామసభలో మాట్లాడారు. ప్రభుత్వం నుండి మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15వేలు మంజూరు చేస్తామని, అయితే కొంతమంది అతిపెద్దగా సెప్టిక్ ట్యాంకులను నిర్మిస్తున్నారని, ఎలా నిర్మించినప్పటికీ ఈనెల 28వతేదీ లోగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనకాపల్లి మండలంలో గ్రామం వారీగా మరుగుదొడ్ల ప్రగతిని సమీక్షించారు. ఈ నెలంతా అన్ని శాఖల అధికారులు గ్రామాల్లోనే పుండాలని, 22వతేదీ నాటికి మొత్తం మండలం ఓడిఎఫ్‌గా ప్రకటించాలని అనకాపల్లి మండలం అధికారులను ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన వలన ఆరోగ్యాలు దెబ్బతింటాయని ప్రజలకు మోటీవేట్ చేయాలని, అప్పటికి ముందుకు రానివారికి రేషన్, పింఛన్ తదితర పథకాలను నిలిపివేయాలని అన్నారు. సీనియర్ అధికారులు రానున్న 15 రోజులూ గ్రామాల్లోనే పర్యటిస్తూ 28లోగా మండలాలన్నీ ఓడిఎఫ్‌గా మారేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి, నర్సీపట్నం, ఆర్డీవోలు సూర్యకళ, సూర్యారావు, కల్యాణ చక్రవర్తి, మండలాభివృద్ధి అధికారులు, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు, ఎపిఎంలు, సెక్రటరీలు, ఇతర మండల గ్రామాల అధికారులు, రేబాక సర్పంచ్ మంత్రి జ్యోతి, ఎంపీటీసీ మామిడి లక్ష్మి, చిన్న తీనార్ల సర్పంచ్ ఎరుపిల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ అప్పలస్వామి తదితరులు హాజరైనారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com